నిర్భయంగా వార్తలు నిజంగా

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శుక్రవారం 27-09-2024 పేజీలు : 8 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 151 రూ॥ 6.00


# "చేనేత సొమ్ములో "... చేతి వాటం"..ఎపిసోడ్-2

# టెస్కోలో సుష్టగా తిన్న వాళ్ల ఇష్టా రాజ్యం!












## ప్రజా ప్రభుత్వంలో మంత్రికన్నా కమిషనరే పవర్ ఫుల్లా!



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888




## ›› మంత్రి తుమ్మల మాటలకు విలువ లేదా?

›› అవినీతి జరిగిన విషయం దృష్టికొచ్చిందన్న మాటలు అబద్దాలా!

›› విచారణ జరిపిస్తామని మంత్రి చెప్పిన వెంటనే శైలజా రామయ్య ఎందుకొచ్చారు?







›› మా దేవత మీద నేటిధాత్రి రాతలా!

›› దేవత కాళ్లు మీడియా నేటిధాత్రి కడగాలా?

›› మా దేవత కాళ్లు కడిగి నెత్తిన పోసుకోండి!

›› అవినీతి జరగలేదని రాసివ్వమని ఉద్యోగుల మీద ఒత్తిడి!

›› అలుగు వర్షిణి ఒత్తిడితోనే విచారణకు సహకరించామని రాయండి!

›› మా తప్పేం లేదని అంతా అలుగు వర్షిణి ఒత్తిడే అని చెప్పండి!

›› నిజాయితీ అధికారులకు స్థాన చలనం!

›› నిజాయితీ పరులు చెల్లాచెదురయ్యారు!

›› విచారణ అధికారులు కష్టాలపాలయ్యారు!!

›› శైలజా రామయ్యకు స్థాన చలనం ఎందుకు జరిగింది

›› అలుగు వర్షిణీ చేనేత కమిషనర్‌గా ఎందుకు వచ్చారు?

›› ప్రభుత్వం మారగానే శైలజా రామయ్య మళ్ళీ కమిషనర్ కుర్చీలోకి ఎలా వచ్చారు?

›› అలుగు వర్షిణిని తప్పించి శైలజా రామయ్య మళ్ళీ ఎందుకొచ్చారు?

›› జయేష్ రంజన్ రాసిన లెటర్లు చిత్తు కాగితాలా?

›› గతంలో టెస్కోలో అవినీతిపై కాంగ్రెస్ నేతల ఆరోపణలు అబద్దమా?

›› అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన విచారణ బుట్టదాఖలేనా?

›› మా మంత్రే అసలు ముఖ్యమంత్రి అని భయపెడుతున్నారు?

›› అవకతవకలు జరగలేదని మంత్రులకు లెటర్లు రాసి పంపించారు!






●నిజాయితీ అధికారులకు స్థాన చలనం! ●నిజాయితీ పరులు చెల్లాచెదురయ్యారు! ●విచారణ అధికారులు కష్టాలపాలయ్యారు!! ●టెస్కోలో బట్టలు తిన్నారు? ●తిన్నింటి వాసాలు లెక్కబెట్టారు! ●నేతన్నల పొట్టగొట్టి మేసేశారు! ●టెస్కోను లూటీ చేశారు? ●లాభాలు చూపించామని లబ్ధి పొందారు! ●తప్పుడు లెక్కలతో కోట్లు దండుకున్నారు? ●బోగస్ సహకార సంఘాల పేరు దోచుకున్నారు! ●బట్టను బంగారు బిస్కట్లు చేసుకొన్నారు. ●మంత్రుల నోరు మూయించి అవినీతిని దాచేస్తారా? ●ఎంక్వైరీ చేసిన నిజాయితీ అధికారులకు శిక్షలా! ●అవినీతి చేసిన వాళ్లకు ప్రమోషన్లా? ●అలుగు వర్షిణి గురుకులాకు ఎందుకు వెళ్లారు? ●గత ప్రభుత్వంలో శైలజా రామయ్యను ఎందుకు తప్పించారు? ●అవతవకలపై ఈ ప్రభుత్వం ఎందుకు విచారణ జరిపించారు? ●మళ్ళీ శైలజా రామయ్యను ఎందుకు తెచ్చి పెట్టారు? ●ప్రతిపక్షంలో వున్నప్పుడు ప్రశ్నలా? ●ఇప్పుడు అవినీతి అధికారులకే పెద్ద పీటలా? ●అవినీతి చేసిన వారికి అందలాలా! ●ప్రభుత్వ ఆదేశాలు అమలు చేసిన వారికి కష్టాలా?


పూర్తి వార్త 8వ పేజీలో





## మిల్లులో మెక్కుడు...గోదాంలో బుక్కుడు.. ఎపిసోడ్-3

## ఆ వడ్లన్నీ ఇక బీర్ల కంపెనీకే(నా)?

మీ "నేటిధాత్రి" లో త్వరలో "ఎక్స్ క్లూజివ్‌గా"గా





# నేటిధాత్రి ®

నిఖార్సయిన వార్తల నిజరూపం

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY



శుక్రవారం 27-09-2024 పేజీలు : 8 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 151 రూ॥ 6.00




## జర్నలిస్టుల అక్రిడేషన్ 3 నెలలు పొడిగింపు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
:రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ గడువును మరో 3 నెలల పాటు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంత రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 30వ తేదీతో అక్రిడేషన్ కార్డుల గడువు ముగియనుంది. తదితర కారణాల వల్ల ఈ గడువును మరో మూడు నెలల పాటు పొడిగిస్తున్నట్లు ఐ అండ్ పీఆర్ అధికారులు పేర్కొన్నారు. అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు అక్రిడేషన్ల గడువును పొడిగిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీసీ సంస్థకు అధికారులు తెలియజేశారు.



## జర్నలిస్ట్ మృతిపై తెలుగు రాష్ట్రాల సీఎంల సంతాపం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
సీనియర్ జర్నలిస్ట్ టి ఆదినారాయణ ప్రమాదవశాత్తు జారిపడి మృతిచెందారు. గురువారం ఉదయం అపార్ట్ మెంట్‌పై వాకింగ్ చేస్తుండగా జారిపడ్డారు. వెంటనే ఆయనను కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలోకి తీసుకెళ్లేలోపు చనిపోయారు. గత 25 ఏళ్ల నుంచి నారాయణ ఈటీవీలో పనిచేస్తున్నారు. నారాయణకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

**సీఎం రేవంత్ సంతాపం**

నారాయణ మృతిపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. నారాయణ అకాల మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆదినారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు. నారాయణ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.






# మూసీ పరివాహకంలో అధికారుల సర్వే

- అధికారుల సర్వేపై స్థానికుల ఆగ్రహం
- ఇక్కడి నుంచి తొలగిస్తే పోయేది లేదని హెచ్చరిక
- ఇంటింటి సర్వేతో మార్కింగ్ చేపట్టిన అధికారులు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
రాజధానిలో మూసీ నది పరివాహక ప్రాంతాల్లో ఉద్రిక్తత నెలకొంది. భారీ పోలీసు బందోబస్తు మధ్య అధికారులు సర్వే చేపట్టారు. మూడు జిల్లాల పరిధిలో మొత్తం 25 ప్రత్యేక సర్వే బృందాలు పర్యాటిస్తున్నాయి. హైదరాబాద్ జిల్లా పరిధిలో 16 బృందాలు, రంగారెడ్డి జిల్లాలో నాలుగు, మేడ్చల్‌లో 5 బృందాలు సర్వే చేస్తున్నాయి. నదీ గర్భంలోని నిర్వాసితుల నిర్మాణాల వివరాలను రెవెన్యూ అధికారులు అడిగి తెలుసుకున్నారు. మూసీ నదిలో ఉన్న బఫర్ జోన్‌లోని నిర్మాణాలకు మార్కింగ్ చేస్తున్నారు. చాదర్‌ఘాట్, మూసానగర్, శంకర్‌నగర్‌లోని మూసీ పరివాహక ప్రాంతాల్లో అధికారులు సర్వే చేపట్టారు. హిమాయత్‌నగర్ తహసీల్దార్ సంధ్యారాణి ఆధ్వర్యంలో ఇది కొనసాగుతోంది. గోల్కొండ పరిధిలోని ఇబ్రహీంబాగ్ ప్రాంతంలోనూ సర్వే చేశారు. లంగర్‌హౌస్ డిఫెన్స్ కాలనీలో అధికారులు సర్వే చేస్తున్నారు. రివర్‌బెడ్‌లో నిర్మాణాలకు మార్కింగ్ చేస్తున్నారు. ఇప్పటికే 13 వేలకుపైగా ఆక్రమణలను ప్రభుత్వం గుర్తించింది. అర్హులైన పేదలకు పునరావాసం కల్పించేందుకు వివరాలు సేకరిస్తున్నారు. మూసీ సుందరీకరణలో భాగంగా నదీ పరిసరాల్లో సుమారు 40వేల ఇండ్లు చెదిరి పోనున్నాయి. కాగా, ప్రాణాలైనా ఇస్తాం కానీ.. హైడ్రా బుల్డోజర్లను రానిచ్చేది లేదంటూ మూసీ పరివాహక ప్రాంత వాసులు హెచ్చరించారు. తమకు డబుల్ బెడ్రూం ఇండ్లు అవసరం లేదని స్పష్టం చేసారు. రూపాయి రూపాయి పోగు చేసుకొని ఇల్లు కట్టుకున్నామని చెబుతున్నారు. మూసీ వెంట ఉన్నది అందరం లేబర్లమేనని, తమను తీసుకొని ఎక్కడో వేస్తే ఏం చేసుకొని బతకాలని ప్రశ్నించారు. డబుల్ బెడ్రూం అందజేసే పక్రియకు నెలల తరబడి సమయం పడుతుం దని, అప్పటి వరకు తాము ఎక్కడ ఉండాలి, ఎలా బతకాలని ప్రశ్నిస్తున్నారు. ఇన్నేండ్లలో ఎప్పుడు ఇలాంటి మనసులేని సీఎంను చూడలేదని వాపోతున్నారు. రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పే రోజులు వస్తాయని హెచ్చరించారు. మరోవైపు ఆపరేషన్ మూసీ పనులు జోరందుకున్నాయి. మూసీ ప్రక్షాళనపై రాష్ట్ర సర్కార్ స్పీడ్ పెంచింది. మూసీ వద్ద ఉన్న ఆక్రమణలు తొలగించిన వెంటనే సుందరీకరణ పనులపై ప్రభుత్వం దృష్టిసారించింది. గురువారం ఉదయం మూసీ రివర్ బెడ్‌లో 25 ప్రత్యేక సర్వే బృందాలు చేరుకున్నాయి. ఒక్కో టీమ్‌లో తహసీల్దార్‌తో పాటు ఐదుగురు ఆఫీసర్లు ఉన్నారు. రివర్ బెడ్‌లో మొత్తం 2,166 ఇళ్లను అధికారులు గుర్తించారు. ఎఫ్‌టీఎల్ నిర్మాణాలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు.. బఫర్ జోన్‌లో నిర్మాణాలకు ఇళ్ళతో పాటు నష్టపరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అయితే పలు ప్రాంతాల్లో సర్వే కోసం వచ్చిన అధికారులను స్థానికులు అడ్డుకుంటున్నారు. దీంతో మూసీ నివాసితుల సర్వే అధికారులకు సవాల్‌గా



మారింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య ఇళ్లను అధికారులు మార్క్ చేస్తున్నారు. మూసీ ఆక్రమణలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆక్రమణలను తొలగించేందుకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించినట్లు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ దాన కిషోర్ తెలిపారు. ఈ నిర్మాణాలను తొలగించాలని నిర్ణయించినట్లు చెప్పారు. అయితే, ఇందుకోసం మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ఒక కార్యాచరణను రూపొందించినట్లు దాన కిషోర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఒక్క నిర్వాసితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లను మంజూరు చేసి పునరావాసం కల్పిస్తామని ప్రకటించారు.



## ఉప ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ సిద్ధం

**జనగామ,నేటిధాత్రి:**
స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. స్టేషన్‌ఘనపూర్‌కు ఉప ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందే బీఆర్ఎస్ అని అన్నారు. ఏకంగా శాసనసభ పక్షాలను కలుపుకున్న చరిత్ర బీఆర్ఎస్‌దని వ్యాఖ్యలు చేశారు.
ఇప్పట్లో ఉప ఎన్నిక రావని... వచ్చినా ఎదుర్కోవడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్‌లో ఎన్నికలు వస్తే... బీఆర్ఎస్‌కు డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు. కోర్టులపై, ప్రజాస్వామ్యంపై తమకు గౌరవం ఉందన్నారు. వరంగల్ చరిత్రను కనుమరుగు చేసేందుకే ఉమ్మడి జిల్లాను కేసీఆర్ ఆరు ముక్కలు చేశారని.. ఇది అడిగినందుకే తనకు రెండోసారి మంత్రి పదవి ఇవ్వలేదని తెలిపారు. కేసీఆర్ కుటుంబం చేతిలో తెలంగాణ బంధి అయిందని కడియం శ్రీహరి విమర్శలు గుప్పించారు.

# ఫార్మా సిటీ రద్దు వెనుక వేల కోట్ల కుంభకోణం

- ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ దందాకు పాల్పడితే సహించం
- రైతుల నుంచి సేకరించిన భూములు తిరిగి ఇచ్చేయండి
- అతిగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తప్పవు
- మీడియా సమావేశంలో కేటీఆర్ హెచ్చరిక




**రాజన్న సిరిసిల్ల,నేటిధాత్రి:**
హైదరాబాద్ ఫార్మా సిటీ రద్దు వెనుక వేల కోట్ల కుంభకోణం జరుగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది పక్కా రియల్ ఎస్టేట్ దందా అని కేటీఆర్ ఆరోపించారు. ఫ్యూటచర్ సిటీ పేరుతో రియల్ దందాకు సిఎం రేంవత్ తెరలేపారని అన్నారు. ఫార్మా సిటీని రద్దు చేస్తేఆ భూములను తిరిగి రెతులకు ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్లలోని బీఆర్ఎస్ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఫార్మా సిటీని రద్దు చేస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ చాలా స్పష్టంగా ఎన్నికలకు ముందు చెప్పింది. ఇబ్రహీంపట్నం, మహేశ్వరంతో పాటు ఇతర వేదికల ద్వారా రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. చాలా మంది నాయకులు స్పష్టంగా చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందని ఇష్టమొచ్చినట్లు మాట్లాడారని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. ఫార్మా సిటీ రద్దు అని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటనలు చేశారు. అయితే ఫార్మా సిటీ ఉన్నదా..? పోయిందా..? అని కొందరు రైతులు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్మా సిటీ రద్దు కాలేదు.. అట్లనే ఉందని నిన్న హైకోర్టులో పిటిషన్ వేసింది. నేను ఈ ప్రభుత్వాన్ని ఒక్కటే సూటిగా అడుగుతున్నా.. సీఎం ఎక్కడ మాట్లాడినా ఉన్న సిటీ గురించి మాట్లాడడం లేదు. ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, ఫోర్త్ సిటీ అని మాట్లాడుతున్నాడు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పు చేతనైతే.. నీ భాషలో చెప్పాలంటే మొగోడివి అయితే చెప్పు.. నీవు చెప్పే ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ కోసం ఒక్క ఎకరమైనా భూసేకరణ చట్టం కింద సేకరించావా..? మీరు ఒక్క ఎకరం భూమి సేకరించకపోతే, మేం గతంలో ప్రతిపాదించిన ఫార్మా సిటీ భూమే అయితే దాన్ని ఇతర అవసరాలకు ఎలా మళ్లిస్తావు..? చివరకు న్యాయమూర్తులను కూడా తప్పుదోవ పట్టిస్తున్నావు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారు అని కేటీఆర్ తెలిపారు. నువ్వు గతంలో చెప్పిన మాట ప్రకారం.. ఫార్మా సిటీని రద్దు చేసిన మాట నిజమే అయితే.. ఆ భూములను రైతులకు తిరిగిచ్చే పని చేయ్. అలా కాకుండా ఫోర్త్ సిటీ కడుతా.. ఫిఫ్త్ సిటీ కడుతా.. మా ఫోర్ బ్రదర్స్‌కు రియల్ ఎస్టేట్ దందాకు వాడుతా అంటే రైతులు ఊరుకోరు. ఏ రైతులైతే నీకు ఓటేశారు.. వారే నీ పార్టీ అంతు చూస్తారు. రేపు ప్రభుత్వం కోర్టులో స్పష్టంగా చెప్పాలి. లక్షలాది మందికి ఉపాధి కల్పించే ఫార్మా సిటీ కడుతున్నారా..? లేదా..? అదే విధంగా కోర్టు కూడా నోటీసు చేయాలని న్యాయమూర్తులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఫార్మా సిటీ కోసం ఏడేండ్లు కష్టపడి రైతులను ఒప్పించి, మెప్పించి.. నానా తంటాలు పడి సేకరించిన 14 వేల ఎకరాల్లో 64 వేల కోట్ల పెట్టుబడులు రావాలని లక్షలాది మంది ఉద్యోగ ఉపాధి అకాశాలు రావాలని ఫార్మాసిటీని ప్రతిపాదించామని కేటీఆర్ తెలిపారు. ఫార్మా సిటీ కోసం ఆనాడు సేకరించిన 14 వేల ఎకరాలు కండిషనల్ ల్యాండ్ అక్విజిషన్ కింద తీసుకున్నాము. అంటే ఫార్మా సిటీ కోసమే మేము తీసుకుంటున్నాము అని స్పష్టంగా జీవోలో పేర్కొంటూ ఫార్మా సిటీ కోసం భూములను తీసుకున్నాం. ఇవాళ ఆ భూములను రియల్ ఎస్టేట్ దందా కోసం, ఫ్యూచర్ సిటీ అనే డ్రామాల కోసం, ఫోర్త్ సిటీ అనే హంగామా కోసం, ఏఐ సిటీ అనే హడావుడి కోసం మళ్లించి దాంట్లో నుండి వేల కోట్లు నొక్కేయాలనే ఆలోచన ప్రభుత్వం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇది పక్కా రియల్ ఎస్టేట్ స్కాం.. దీన్ని న్యాయమూర్తులు గమనించాలని కోరుతున్నాను. భూ దందాలను తప్పకుండా బయటపెడుతాం. ఫార్మా సిటీ విషయంలో ప్రభుత్వాన్ని అడుగుతున్నా.. ఫార్మా సిటీని కొనసాగిస్తే 14 వేల ఎకరాల్లో ఉండాలి లేదా రద్దు చేస్తే ఆ భూమి రైతులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పుడు అహంకారంతో అడ్డగోలుగా అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్న అధికారులకు శిక్ష తప్పదు.. రిటైర్ అయినా రికవరీ చేయించే బాధ్యత తానే తీసుకుంటానని కేటీఆర్ హెచ్చరించారు. మొన్న ఏపీలో ఏం జరిగిందో చూడండి.. ఆలిండియా సర్వీస్ ఆఫీసర్లు కూడా సస్పెండ్ అయ్యారు. చట్టం ప్రకారం కాకుండా ఇష్టమొచ్చినట్టు చేస్తాం అంటే తప్పకుండా ఫలితం అనుభవిస్తారు. ఆలిండియా సర్వీసు ఆఫీసర్లు, పోలీసులు, ఆర్డీవోలు, కలెక్టర్లు ఎవరైనా ఫలితం అనుభవిస్తారు. చట్టం ప్రకారం, ఒళ్లు దగ్గర పెట్టుకోని పని చేయండి. ఇష్టమొచ్చినట్లు చేస్తామంటే ఊరుకోం. మరో నాలుగేండ్లలో మళ్లీ కేసీఆర్ తిరిగి వస్తరు.. మీ సంగతి తప్పకుండా చూస్తాం అని కేటీఆర్ హెచ్చరించారు. కలెక్టర్, ఆర్డీవోను అడుగుతున్నా.. 54 రేషన్ దుకాణాలకు 480 మంది దరఖాస్తు చేసుకున్నారు. పారదర్శకత పాటించకుండా లక్షల రూపాయాలకు ఆ పోస్టులను అమ్ముకున్నారని కాంగ్రెస్ నాయకులే ప్రెస్‌మీట్లు పెట్టి ఆరోపిస్తున్నారు. అర్హత ఉన్న బాధితులేమో వాటర్ ట్యాంక్‌లు ఎక్కి నిరసన వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్‌ను, స్థానిక మంత్రులను ఈ విషయంలో సూటిగా అడుగుతున్నా.. రాతపరీక్ష పెట్టామని అంటున్నారు కదా.. మెరిట్ లిస్ట్ బయటపెట్టండి.. వెంటనే జాబితా ప్రకటించండి. పీజీలు, డిగ్రీలు చదువుకున్నోళ్లకు మార్కులు రావట. పదో తరగతి పాసైన వారికి మార్కులు వస్తాయట.. కాంగ్రెస్ కండువా కప్పుకుంటే, లక్షలు సమర్పించుకుంటే మార్కులు వస్తాయట. ఇంత దిక్కుమాలిన రాజకీయాలు చేస్తారా..? లక్షల రూపాయాలకు పోస్టులను అమ్ముకుంటారా..? మళ్లీ మా టైం వస్తది.. తప్పకుండా అధికారులకు శిక్ష పడుతది. రిటైర్ అయినా రికవరీ చేయిస్తాం.. అతి చేసే వారికి మిత్తితో సహా చెల్లిస్తాం. రేషన్ దుకాణాల బాధితుల తరపున హైకోర్టును ఆశ్రయిస్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.


**రిపోర్టర్లు కావలెను**

గత"20 సంవత్సరముల"నుండి అత్యంత ప్రజాధరణ పొందుతున్న "నేటిధాత్రి" దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల్లో "స్టాఫ్ రిపోర్టర్లు"మరియు"మండల రిపోర్టర్లు" కావలెను

ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలసిన నెంబర్లు: 9908658888 8297779999

నేటిధాత్రి

జిల్లాల అనుబంధం

27-09-2024 శుక్రవారం

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**కరీంనగర్, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కత్తి మధు, పూసల వేణు, చింతపంటి అశోక్ చొప్పదండి అనిల్, మాజీ ఉప సర్పంచ్ మారుకొండ వెంకన్న, వెదిర మహేష్, మధు, మ్యాకల అంజయ్య, బేరయ్య, అడిగొప్పుల సంజీవ్, పూసల అనిల్, నర్సయ్య, వెదిర తిరుపతి, బీరయ్య, పూసల కనుకయ్య, వెదిర



నర్సయ్య, పూసల రమేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## గన్నేరువరం చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా ఏర్పాటు చేయాలి

**-పుల్లెల జగన్మోహన్**

**కరీంనగర్, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండల కేంద్రంలోని ఊర చెరువు వద్ద బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లెల జగన్మోహన్ మాట్లాడుతూ గన్నేరువరం చెరువు కట్టను సుందరీకరించి, నడక మార్గం ఏర్పాటు చేసి, బతుకమ్మ ఘాటును నిర్మించి, మినీ ట్యాంక్ బండ్ ను ఏర్పాటు చేయాలని ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా కాంతాల అంజిరెడ్డి మాట్లాడుతూ గన్నేరువరం చెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దా



లని కోరారు. ఈకార్యక్రమంలో కొట్టె భూమయ్య, గొల్లపల్లి రవి, కొట్టె నర్సయ్య, పుల్లెల రాము, బొడ్డు రాకేష్, దొగ్గలి రాజు, కయ్యం శ్రీకాంత్, కొలుపుల అనిల్, మంగలారపు కృష్ణకాంత్, బొమ్మ శ్రీను, మంగలారపు సాయి, సందనవేణి ఐలయ్య, బోయిని తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఇతర సంఘాల నాయకుల ఆరోపణలు అర్ధరహితం

- ప్రభుత్వాలు ఏదైనా ప్రశ్నించేది ఏఐటీయూసీనే
- ఏఐటియుసి అధ్యక్ష,కార్యదర్శులు సీతారామయ్య, రాజ్ కుమార్

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
ఇతర సంఘాలు గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ పై చేస్తున్న ఆరోపణలు అర్థరహితమని, కార్మికుల పక్షాన ప్రభుత్వాలు ఏదైనా ప్రశ్నించేది ఏఐటీయూసీ మాత్రమేనని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శి లు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమారులు అన్నారు. గురువారం భూపాలపల్లి ఏరియాలోని కేటీకే1 ఇంక్లైన్లో వాసిరెడ్డి సీతారామయ్య,





కేటీకే పై ఇంక్లైన్లో ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీలు సదయ్య, దోర్నాల తిరుపతి అధ్యక్షతన ఏర్పాటుచేసిన గేట్ మీటింగ్లలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సింగరేణి లాభాల వాటపై ఇతర సంఘాలు గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ పై ఉనికి కోసమే ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన కంపెనీలలో దేశంలో ఎక్కడలేని విధంగా ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు కేవల్ మహేంద్ర అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి లాభాల వాటా ఇప్పించిన ఘనత కేవలం ఏఐటియుసి సంఘానికే దక్కుతుందని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా టీబీజీకేఎస్ గుర్తింపు సంఘం రాజకీయ జోక్యంతో పైరవులకే పరిమితమయ్యారని, ఎలాంటి స్ట్రక్చర్ మీటింగ్లో జరగకుండా పది సంవత్సరాలు కార్మికులకు చేసింది శూన్యమని ఆరోపించారు. ఏఐటీయూసీ గుర్తింపు సంఘం పోరాట ఫలితంగానే 32 శాతం ఉన్న లాభాల వాటాను 33% ఇప్పించడం జరిగిందని తెలిపారు.

ఈ లాభాల వాటాను వచ్చే నెల 7న దసరా ముందు నేరుగా కార్మికుల ఖాతాలలో లాభాల వాట జమ చేయబడతాయని అన్నారు. ప్రభుత్వం యాజమాన్యంతో మాట్లాడి పారదర్శకంగా లాభాల వాటాను పంచడం జరిగిందని వివరించారు. అట్లాగే వరద బాధితుల సహాయార్థం యాజమాన్యం డబ్బుల నుండే సహాయం అందజేయడం జరిగిందన్నారు. కార్మికుల ఖాతాల్లో నుండి కాకుండా ప్రభుత్వంతో మాట్లాడి నేరుగా సింగరేణి నిధులనుండే వరద సాయం ఇప్పించామని తెలిపారు. ప్రభుత్వం గుర్తింపు సంఘం గా గెలిచిన 8 నెలలు గుర్తింపు పత్రం ఇవ్వకుండా యాజమాన్యం కాలయాపన చేసిందని ప్రభుత్వాన్ని మెడలు వంచి గుర్తింపు పత్రం ఇప్పించుకోవడం జరిగిందని కార్మిక సమస్యలను పరిష్కరించడం కోసం త్వరలోనే స్ట్రక్చర్ మీటింగ్ లు ఏర్పాటుచేసి పెండింగ్లో ఉన్న అనేక కార్మిక సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని వారు అన్నారు. త్వరలోనే కంపెనీలో వచ్చే దీపావళి బోనస్ పై త్వరలోనే మీటింగ్ ఉంటుందని మెరుగైన బోనస్ కోసం ప్రయత్నిస్తామని అన్నారు. సింగరేణిలో నూతన గనులు ఏర్పాటు కోసం ప్రయత్నం చేస్తామని, మారు పేర్లు త్వరలోనే స్పష్టమైన ప్రకటన ఇప్పించే విధంగా చర్యలు చేస్తామని, కార్మికులకు గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం ప్రతి హామీని నెరవేర్చే దిశగా యాజమా న్యంతో పోరాడుతామని పేర్కొన్నారు. ఇతర సంఘాలు చేస్తున్న అర్థం లేని ఆరోపణలు కార్మికులు గ్రహించాలని, భవిష్యత్తులో సింగరేణి అభివృద్ధి, రక్షణకు కార్మిక సమస్యల పరిష్కారానికి చేసే ప్రతి పోరాటంలో కార్మికులు ఏఐటీయూసీకి అండగా నిలవాలని సీతారామయ్య, రాజ్ కుమార్ లు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కేటికే వన్ ఇంక్లైన్లో అసిస్టెంట్ బ్రాంచ్ సహాయ కార్యదర్శి లు జి శ్రీనివాస్ గురుజపెల్లి సుధాకర్ రెడ్డి, బ్రాంచ్ కమిటీ నాయకులు నూకల చంద్రమౌళి, కేటీకే 5 ఇంక్లైన్లో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, ఆసిఫ్ పాషా, రాజేందర్, నాగేందర్ బాబు కుమారస్వామి, బ్రాంచ్ నాయకులు అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు,షిఫ్ట్ ఇన్చార్జిలు సేఫ్టీ కమిటీ, మైన్స్ కమిటీ టెంపుల్ కమిటీ, క్యాంటీన్ కమిటీ సభ్యులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చా కలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలితరం సాయుధ ఉద్యమ కారురాలని తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలకంగా పనిచేశారని దొరల పెత్తందారుల ఎదిరించి దున్నేవాడికే భూమి కావాలని నినాదంతో పేదలం దరికీ భూములు పంచే విధంగా ఉద్యమం చేపట్టారని ఆనాడు తెలంగాణలో చేసిన ధైర్య సాహసాలు గుర్తు చేసుకుంటూ మామండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరుపుకోవడం జరిగిందని ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరసింగం గౌడ్ డైరెక్టర్లు తిరుపతిరెడ్డి భైరినేనిరాము తంగళ్ళపల్లి మాజీ ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి లింగాల భూపతి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మచ్చ శ్రీనివాస్ సుద్దాల శ్రీనివాస్ కర్నాకర్ మల్లేశం సామల గణేష్ సత్తు శ్రీనివాస్ రెడ్డి రాజశేఖర్ మైనార్టీ మండల అధ్యక్షులు హమీద్ మండల మహిళా అధ్యక్షురాలు కాంగ్రెస్ నాయకురాలు సహేదా బేగం నస్రిన్ బేగం జిల్లా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తోటి డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన పాగాల తిరుపతి అనే లారీ డ్రైవర్ గత నెల అనారోగ్యం కారణంగా హఠాత్తుగా చనిపోవడం జరిగింది. దీంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న అతని కుటుంబాన్ని చూసి చలించి పోయిన తోటి డ్రైవర్స్ మంచిర్యాల లారీ సెక్యూర్ డ్రైవర్స్ క్లీనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ యొక్క సభ్యులు తమ వంతు సహాయంగా 40,000 రూపాయలు మరియు ఒక నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు ఆ కుటుంబానికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ యొక్క చైర్మన్-కస్తూరి రాములు, ప్రెసిడెంట్-ఇంద్రాల రాజు, జనరల్ సెక్రెటరీ-జక్కుల మహేష్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్-ఠాగూర్ రఘు సింగ్,క్యాషియర్-మహమ్మద్ అశ్రాఫ్ అలీ మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ సయ్యద్ జుబేద్



అహ్మద్ పాల్గొనడం జరిగింది.

## రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 129 వ జయంతి

**చందుర్తి, నేటిధాత్రి:**
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ. ప్రజలను చైతన్య పరిచిన గొప్ప వీర నాయకురాలు చిట్యాల చాకలి ఐలమ్మ. ఆ రోజుల్లో నిజాం రాష్ట్రం ఆంధ్ర మహాసభ నాయకత్వంలో భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సబ్బండ వర్గాలకు స్వేచ్ఛ వాయులందించి భూస్వాములకు, వారి అరాచకాలకు వ్యతిరేకంగా ఎదురొడ్డి ధైర్యంగా నిలబడ్డ వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో నాయకులు పులి సత్యం, తిప్పని శ్రీనివాస్, సిరికొండ శ్రీనివాస్, బత్తుల కమలాకర్, గొట్టే ప్రభాకర్ తదితర నాయకులతోపాటు, రజక సంఘం చందుర్తి మండల శాఖ అధ్యక్షులు సుద్దాల నరసయ్య, ప్రధాన కార్యదర్శి వనపర్తి సతీష్, కోశాధికారి కొడగంటి గంగాధర్, చందుర్తి రజక సంఘం అధ్యక్షులు లింగంపల్లి రాములు, లింగంపల్లి బాలయ్య, తిరుపతి, దేవయ్య, కొండయ్య, వెంకటి, మల్లయ్య, రాజయ్య, మహేష్, దేవయ్య, మల్లయ్య, రాములు,శ్రీకాంత్, లచ్చయ్య, కిష్టయ్య, వెంకటి, శంకరయ్య, సుద్దాల రామచంద్రం, బాబు, అలాగే ముడపల్లి రజక సంఘానికి చెందిన గుజ్జుల శంకర్ మరియు చందుర్తి గ్రామ పెద్దలు రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**వనపర్తి, నేటిధాత్రి :**
వల్లభ నగర్ 33వ వార్డులో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ను ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ఆదేశ ము మేర కు చెక్కులను 33 వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు కూరగాయల రవి అందజేశారు ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చుక్క రాజు ఉన్నారు చెక్కులు తీసుకున్న వారు ఎమ్మెల్యే మెగారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.



## నంద గోకుల్ గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

**నిజాంపేట, నేటిధాత్రి :**
ఉన్నత అధికారులు ఆదేశాలు మేరకు గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని కార్యదర్శి భాగ్యలక్ష్మి అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండలం నందగోకుల్ గ్రామంలో గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు బిపి, షుగర్, టెంపరేచర్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉన్నతాధికార



ఆదేశాల మేరకు గ్రామాలలో పారిశుద్ధ్య కార్మికులకు పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం గౌరీ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
రామకృష్ణాపూర్ పట్టణంలోని బీజోన్ రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ జయంతి వేడుకలకు స్థానిక ఎస్సార్కే పాఠశాల కరస్పాండెంట్ పెద్దపల్లి ఉప్పలయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజోన్ రజక సంఘం అధ్యక్షులు నడిగోట తిరుపతి మాట్లాడుతూ... గడీలపై గళమెత్తి భూపోరాటానికి నాంది పలికిన ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి, మహిళ లోకానికి స్ఫూర్తిగా నిలుస్తోందని తెలిపారు. తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పిన వీర వనిత అని అన్నారు. ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మహేందర్, రజక సంఘం కోశాధికారి కంచర్ల శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి, తిరుపతి, రాంబాబు, లత, స్వరూప, మహిళలు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అమెరికా పర్యాటనలో సింగరేణి అధికారులు

**మంచిర్యాల, నేటిధాత్రి:**
సింగరేణి అధికారుల అమెరికా పర్యటన విజయవంతంగా కొనసాగుతుంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సింగరేణి సంస్థ సీఅండ్ ఎండీ బలరాం,ఇతర అధికారుల బృందం అమెరికా పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా గురువారం నెవాడా-అరిజోనా సరిహద్దులో ఉన్న ఐకానిక్ హూవర్ డ్యామ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆనకట్ట మెకానిజం గురించి పూర్తి వివరాలను క్షుణ్ణంగా తెలుసుకుంటున్నారు. ఇందులో ఒక్కొక్కటి 130 మెగావాట్ల ఉత్పత్తి చేసే13 టర్బైన్ లతో పాటు 127, 68.5 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే రెండు అదనపు టర్బైన్‌లు ఉన్నాయి. వీటి పూర్తి రూప కల్పన, పనితీరు,



మెయింటెనెన్స్ ఖర్చులు గురించి పూర్తి వివరాలు నమోదు చేసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

## బాధితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**నిజాంపేట, నేటిధాత్రి :**
నిజాంపేట కేంద్రానికి చెందిన తాళ్లపల్లి అనురాధ రామకృష్ణ గౌడ్ లాకు రూపాయలు 54 వేల చెక్కును జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల అధ్యక్షుడు మారుతి, పట్టణ అధ్యక్షుడు నజీర్, ఎం ఎస్ ఎస్ ఓ అధ్యక్షుడు వెంకట్ గౌడ్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించారు అలాగే మండల పరిధిలోని నందగోకుల గ్రామానికి చెందిన కొమ్మిడి సుశీల బాపిరెడ్డికి 45 వేల రూపాయల చెక్కు కన్నాపురం దేవరాజ్ తండ్రి సిద్ధరామ గౌడ్‌కి 20 వేల రూపాయల చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు అందే స్వామి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలరాజు చేతులమీదుగా చెక్కులను అందజేయడం జరిగింది. బాధితులు మాట్లాడుతూ మాకు చెక్కులు వచ్చే విధంగా కృషిచేసిన మెదక్ ఎమ్మెల్యే



మైనంపల్లి రోహిత్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రులలో శాస్త్ర చికిత్సలు చేయించుకున్న నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా ఉపశమనం కలుగుతుందన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు పేదలకు వరంలా మారాయి అన్నారు. నందగోకుల్ గ్రామానికి చెక్కులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే రోహిత్ రావుకు గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మిడి భూపతి రెడ్డి ,మేదరి కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహం ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా భూపాలపల్లి పట్టణంలోని బస్టాండ్ దగ్గర రజక సంక్షేమ సంఘం భూపాలపల్లి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిట్యాల చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు, ఆత్మగౌరవ ప్రతీక, వీరనారి చాకలి ఐలమ్మ అని, వారందించిన పోరాట స్ఫూర్తిని స్మరించుకోవాలని అన్నారు. అణిచివేతకు గురైన బడుగు, బలహీన వర్గాల తిరుగుబాటు తత్వానికి, ప్రతిఘటనా పోరాటా



నికి ఐలమ్మ స్ఫూర్తిగా నిలిచారని ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ మున్సిపల్ చైర్మన్ వెంక రాణి సిద్దు వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి క్యాతరాజ్ సాంబమూర్తి రవీందర్ బుర్ర కొమురయ్య చంద్రగిరి శంకర్ రజక సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్స్ వెంటనే విడుదల చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రి నియమించాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెప్టెంబర్ 27న నిర్వహించే చెరువు హైదరాబాద్ విద్యార్థికి మహాగర్జన వాల్ పోస్టర్లు రిలీజ్ చేయడం జరిగింది అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది దాంతోపాటు పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని వారు అన్నారు ఫీజు రీయింబర్స్మెంట్ రాక ప్రైవేట్ యజమాన్యాలు విద్యార్థులపై వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నారు డబ్బులు కట్టలేని విద్యార్థులు చదువు మధ్యలోనే వదిలేసి పనులకు వెళ్లే పరిస్థితి ఏర్పడుతుంది దాంతోపాటు జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఎస్ఎంఎస్ హాస్టల్స్ కు సొంత భవనాలు నిర్మించాలి సొంత భవనాలు లేకపోవడం వల్ల విద్యార్థులు చదువుకోవడానికి ఆటంకంగా మారిందని వారు అన్నారు అదేవిధంగా అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకు సంబంధించి సొంత భవనాలు వెంటనే ఏర్పాటు చేయాలని వారు అన్నారు దాంతోపాటు సంక్షేమ హాస్టల్స్ పూర్తిగా విచ్చిన్నమయ్య పరిస్థితి మారిందని వారు వాపోయారు అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి కేజీబీవీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారు అన్నారు కేజీబీవీ హాస్టల్స్ పేరుకే అప్డేట్ చేశామని చెప్తున్నారు కానీ కేజీబీవీ హాస్టల్స్ లో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు



పడుతున్నారు దాంతోపాటు సరిపడ క్లాస్ రూమ్స్ లేకపోవడం వల్ల అనేకమైనటువంటి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి అదేవిధంగా రెగ్యులర్ ఎంఈఓ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నియమించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యారానికి సంబంధించి అనేక మైనటువంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు తక్షణమే సమస్యలు పరిష్కరించేలాగా తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా రేపు నిర్వహించబోయే చలో హైదరాబాద్ విద్యార్థి మహాగర్జనను జయప్రదం చేయాలని జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పిలుపుని ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గోమాస నరేష్ జిల్లా కమిటీ సభ్యులు సూర్య కాలేజీ కమిటీ సభ్యుడు మహేష్ నవీన్ ఆది తదితరులు పాల్గొన్నారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
27-09-2024 శుక్రవారం



## సింగరేణి జిఎంకి వినతి పత్రం అందజేసిన డిజెఎఫ్ నాయకులు




శ్రీరాంపూర్, (మంచిర్యాల )నేటి ధాత్రి:
డిజెఎఫ్ యూనియన్ కార్యాలయం కొరకు గురువారం రోజున శ్రీరాంపూర్ సింగరేణి జిఎం సంజీవరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసిన డిజెఎఫ్ నాయకులు సానుకూలంగా స్పందించిన జిఎం సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో డిజెఎఫ్ జిల్లా కోశాధికారి చొప్పదండి జనార్ధన్, మెరుగు సతీష్, పులి మధునేష్, నేరెళ్ల నరేష్ గౌడ్ ఉన్నారు.

## టిపిసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్యను కలిసిన నూతన ఎస్టీ సెల్ అధ్యక్షులు

పరకాల, నేటిధాత్రి :
పరకాల నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షునిగా పాలకుర్తి శ్రీనివాస్ నియమితులయ్యారు. తన నియామకానికి సహకరించిన టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్యను హన్మకొండ తమ స్వగృహంలో కలిసి పాలకుర్తి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు.
అనంతరం దొమ్మటి సాంబయ్య పరకాల నియోజకవర్గం ఎస్టీసెల్ అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాస్‌ని సన్మానించారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ మాజీ అధ్యక్షులు బొచ్చు చందర్, పెంచల గోపాల్, సమన్వయ కమిటీ పరకాల సభ్యులు చిన్నల గోనాథ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిరుపతి రావు, బాబా, రబ్బాని, గాంధీ తదితరులు పాల్గొన్నారు.



# పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం

- ♦మేయర్ గుండు సుధారాణి
- ♦మున్సిపల్ కమిషనర్‌తో కలిసి హెల్త్ క్యాంప్ ప్రారంభించిన మేయర్, ఎమ్మెల్యే నాయిని
- ♦క్యాన్సర్ పరీక్షల నిర్వహణకు ప్రత్యేక శిబిరం ఏర్పాటు





నేటిధాత్రి, వరంగల్ తూర్పు :
పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు నగర మేయర్ శ్రీమతి గుండు సుధా రాణి, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిలు తెలిపారు. "స్వచ్ఛతా హి సేవా-2024" కార్యక్రమంలో భాగంగా బల్దియా ఆధ్వర్యంలో ప్రతిమ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ వారి సహకారంతో పారిశుధ్య సిబ్బంది, సెప్టిక్ ట్యాంక్ ఆపరేటర్ లకు బల్దియా ప్రధాన కార్యాలయంలోని ఇండోర్ స్టేడియం లో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరం (హెల్త్ క్యాంప్) ను వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే తో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మేయర్ లకు వైద్య పరీక్షలు చేయడం జరిగింది. ఎమ్మెల్యే, మేయర్ కమీషనర్‌ల చేతుల మీదుగా పారిశుధ్య సిబ్బందికి, హెల్త్ కార్డులు, హెల్త్, పిపిఈ కిట్ లను అందజేశారు. డాక్టర్లు కార్మికులకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షల తీరును వారు పరిశీలించారు.

ఈ సందర్భంగా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బల్దియాలో అధికంగా మహిళ కార్మికులు ఉన్నారని, హెల్త్ క్యాంపులో భాగంగా క్యాన్సర్ స్క్రీనింగ్, పరీక్షలు నిర్వహించడం జరుగుతున్నదని, సిబ్బంది ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడానికి ప్రతిమ హాస్పిటల్ వారి సహకారాన్ని తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఉద్యోగులతో పాటు వారి కుటుంబసభ్యులు కుడా ఆరోగ్యంగా ఉండాలన్నదే బల్దియా ప్రధాన ఉద్దేశ్యం అని, ఉద్యోగులకు ఆరోగ్య భద్రత ఉన్నపుడు మాత్రమే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.
గ్రేటర్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ...కార్పొరేషన్ లో పనిచేస్తున్న సానిటేషన్ సిబ్బందికి మాస్టర్ చెకప్ కోసం ఆరోగ్య కార్డులు అందజేయాలని ప్రతిమ హాస్పిటల్ వారిని కోరడం జరిగిందని, హాస్పిటల్ యాజమాన్యం డిస్కౌంట్ ద్వారా మున్సిపల్ సిబ్బందికి కార్డులను అందజేస్తే క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. శానిటేషన్ సిబ్బందికి కార్పొరేషన్ ద్వారా హెల్త్, సానిటేషన్ కిట్లను అందజేయడం జరుగుతున్నదని, క్షేత్ర స్థాయిలో సేవలు అందించే సిబ్బందికి క్రమం తప్పకుండా పరీక్షలు అవసరం అని తెలిపారు. జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే మాట్లాడుతూ...శానిటేషన్ విభాగంలో మహిళ కార్మికులదే సింహభాగం అని, వారి ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా క్యాన్సర్ పరీక్షల కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, దయాగ్నోసిస్ తో పాటు మందులు కూడా అందజేయడం జరుగుతుందని, ఆరోగ్యశ్రీ ద్వారా అందించాల్సిన వైద్య సౌకర్యాలు అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సిహెచ్ఓ రమేష్, టిపిఓ రాజేష్ గౌడ్, డిఎఫ్ఓ శంకర్ లింగం, బయలజిస్ట్ మాధవ రెడ్డి, ప్రతిమ ఆసుపత్రి డైరెక్టర్లు డా. అవినాష్ తిప్పని, డా. రాహుల్ నారాయణ్, క్లినికల్ ఆంకాలజిస్ట్ డా. సుచిత్ర తిప్పని, హేడ్ మరియు నెక్ సర్జరీ ఆంకాలజీస్ట్ డా. అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుకలు



నడికూడ, నేటిధాత్రి:
భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యెదురాలు ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 129 వ జయంతి సందర్భంగా నడికూడ మండల కేంద్రంలో రజక సంఘ%శీ% ఆధ్వర్యంలో రజక కమిటీ హాల్ నందు ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రజక సంఘాల సమితి రాష్ట్ర కో కన్వీనర్ దురిశెట్టి చంద్రమౌళి(చందు) రజక సంఘం గ్రామ అధ్యక్షులు దురిశెట్టి రాజయ్య, ఉపాధ్యక్షుల గొల్లపెల్లి మహేందర్, కోశాధికారి పోచనపల్లి వెంకటేష్, గౌరవ అధ్యక్షులు వైనాల సారయ్య, ఉప్పుల సాయిలు, నాయకులు కుడ్ల మలహల్ రావు, గోనెల శరత్, తాళ్ళ నవీన్, రజక సంఘ%శీ% నాయకులు రవి, చంద్రమౌళి, సంపత్, సంతోష్, కుమారస్వామి, ఐలయ్య, వీరస్వామి, సంపత్, శ్రీకాంత్, శ్రీనివాస్, లక్ష్మి, కిరణ్, సంతోష్, చంద్రశేఖర్, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్టీయు వరంగల్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా కటకం రఘు ఎన్నిక



నేటిధాత్రి, వరంగల్ :
పిఆర్టియు టిఎస్ వరంగల్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా జిల్లా పరిషత్ హైస్కూల్ కొండూరులో పనిచేస్తున్న కటకం రఘును వరంగల్ జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి జితేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కటకం రఘు మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో శక్తివంచన లేకుండా పనిచేసి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. నా ఎన్నికకు సహకరించిన పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డికి, వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈదునూరి రవీందర్ రెడ్డి, అబ్దుల్ గఫార్ లకు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆవుల రవీందర్, ప్రవీణ్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు




నేటిధాత్రి, వరంగల్ తూర్పు :
వరంగల్ తూర్పు నియోజకవర్గం, 25వ డివిజన్ మండిబజార్ సెంటర్లో మంత్రి కొండా సురేఖ మురళీధరరావు ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బస్వరాజు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో, చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ జయంతి వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బస్వరాజ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ నిర్వహించిన పోరాట పటిమను కొనియాడారు. చాకలి ఐలమ్మ వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామంలో చాకలి ఐలమ్మ జన్మించారు అని, పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో అయిలమ్మకు బాల్య వివాహం జరిగింది అని, వీరిది ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం కావడం, వీరి కులవృత్తిగా చాకలి వృత్తిని నిర్వహించేవారు. 1940 నుండి 1944 కాలంలో విసునూర్ దేశ్ముఖ్ మరియు రజాకార్లకు వ్యతిరేకంగా ఎర్ర జెండా పట్టింది చాకలి ఐలమ్మ అని అన్నారు. అగ్రకులాల స్త్రీలు వారిని కూడా దొర అని పిలిపించుకునేవారి వారి సంస్కృతికి చరమగీతం పాడారు అయిలమ్మ అని, ఈభూమి నాది పండిన పంట నాదని, దొర ఎవ్వడు అని, నా ప్రాణం పోయాకే ఈ పంట భూమి దక్కించుకోగలరు అని, పోరు నిర్వహించిన వీర వనిత చాకలి ఐలమ్మ అని, విష్ణూర్ దేశ్ముఖ్, రాపాక రామచంద్రారెడ్డిల గూండాలను కొంగు నడుముకు చుట్టి కొడవలి చేత బట్టి తరిమికొట్టారు అని, జనగామ తాలూకా ఆరుట్ల రామచంద్రారెడ్డి నాయకత్వంలో ఆంధ్ర మహాసభలను పెట్టి ఎర్రజెండా చేపట్టి దొరల ఆధిపత్యాన్ని ఊరూరాచాటి చెప్పారని, తెలంగాణ తొలి దశ స్వాతంత్ర పోరాటంలో, భూమికోసం భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు తోట వేణుమాధవ్, బాగాజీ అశోక్, జన్ను మల్లేష్, బస్వరాజు సాంబయ్య, లవణ్, పోతురాజు లలిత, కొల్లూరి మల్లేశం, గుమ్మడి సురేష్, పవన్ కుమార్, సింగారం నరేష్, పోలోజు గోపి తదితరులు పాల్గొన్నారు.

## బయ్య స్వామి దంపతులకు స్వదేశాగమన శుభాకాంక్షలు



నేటిధాత్రి, వరంగల్ తూర్పు :
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాశీబుగ్గ మాజీ కార్పొరేటర్లు బయ్య రాజ్యలక్ష్మి – స్వామి దంపతులు, స్వల్ప విరామం నిమిత్తం నాలుగు నెలలు అమెరికాలో ఉన్న తమ కుమారుడు మధుబాబు వద్దకు వెళ్లి చికాగో, వాషింగ్టన్, కాలిఫోర్నియా మొదలగు రాష్ట్రాలలోని ముఖ్యమైన పర్యాటక స్థలాలను సందర్శించి అమెరికా యాత్రను విజయవంతంగా ముగించుకొని తిరిగి నేడు మాతృదేశానికి విచ్చేయుచున్న సందర్భంగా వారికి ఫోన్ ద్వారా స్వదేశాగమన శుభాకాంక్షలు తెలియచేసిన వరంగల్ ఎనుమాముల మార్కెట్ దడువాయి యూనియన్ నాయకులు కందికొండ రాజేందర్, నేటిధాత్రి పత్రిక వరంగల్ స్టాఫ్ రిపోర్టర్ కందికొండ గంగరాజు. ఈ నెల 28, శనివారం ఉదయం బయ్య స్వామి దంపతులు ఇండియాకు వస్తున్న సందర్భంగా పలువురు నాయకులు, వ్యాపారవేత్తలు, వివిధ పార్టీల కార్యకర్తలు, అభిమానులు ఫోన్ చేసి స్వదేశాగ మన శుభాకాంక్షలు తెలియచేశారు.

## మిరప, పసుపు, మొక్కజొన్న పంటల పట్ల అవగాహన

దుగ్గొండి, నేటిధాత్రి :
మిరప, పసుపు, మొక్కజొన్న పంటల పట్ల దుగ్గొండి మండలంలోని తిమ్మంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో వ్యవసాయ అధికారి బి. మాధవి ఆద్వర్యంలో వరంగల్ జీవ నియంత్రణ ప్రయోగశాల, వ్యవసాయ సహాయ సంచాలకులు బి.ల్ మాధవి, ల్యాబ్ వ్యవసాయ అధికారి బి. మాధవి లు ట్రైకోడర్మ విరిడీ అలాగే సూడో మొనస్ ఫ్లోరోసెన్స్ పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మిరప, పసుపు, మొక్కజొన్న తదితర పంటలలో ఉపయోగించే విధానం, ఉపయోగాల మీద అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈఓ వైజయంతి, గ్రామ రైతులు రాజకుమార్ రెడ్డి, శోభన్ బాబు, రవి కుమార్, ఓంకార్ రెడ్డి, అశోక్, చిన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు




నల్లబెల్లి, నేటిధాత్రి:
తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరవనిత చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలను నల్లబెల్లి గ్రామం రజక సంఘం అధ్యక్షుడు రాపాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సునీత, బిజెపి జిల్లా కార్యదర్శి తడక అశోక్ గౌడ్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ తెలంగాణ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి తెలియజేసిన గొప్ప పోరాట యోధురాలు అని వారు కొనియాడారు.
ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి, ఎంసిపిఐయు కార్యదర్శి దామ సాంబయ్య, అన్న కారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు పరికి కోర్నల్, పాండవుల రాంబాబు, కొండ్లె రమేష్, వైనాల జక్కయ్య, సారమల్లు, వీరస్వామి, సంతోష్, రమేష్, శరత్, కేజీబీవీ ఉపాధ్యాయురాల్లు అరుణ, జ్యోతి, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో కార్యాలయంలో సర్టిఫికెట్ జారీలో నిర్లక్ష్యం

### సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆర్డీఓకి వినతిపత్రం అందించిన ఎస్ఎఫ్ఐ నాయకులు



పరకాల, నేటిధాత్రి :
విద్యార్థులకు అవసరమైన కులం, ఆదాయం, నివాసం, గ్యాప్ సర్టిఫికెట్ల కోసం పరకాల మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకుంటే, తహసిల్దార్ కార్యాలయం నుంచి వాటిని పరిశీలించి సకాలంలో జారీ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పరకాల రెవెన్యూ అధికారి (ఆర్డీవో)డాక్టర్ కె. నారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్ మాట్లాడుతూ పరకాల ఎమ్మార్వో, కార్యాలయ సిబ్బంది వివిధ సర్టిఫికెట్లు గురించి అప్లికేషన్ పెట్టుకున్న అభ్యర్థులకు సకాలంలో సర్టిఫికెట్లు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అడిగితే సారు సెలవులో ఉన్నడని రాలేదని ఇన్చార్జి సారు లేడా అని అడిగితే ఎంక్వైరీ గురించి బయటకు వెళ్ళాడని కోపంగా దురుసుగా సమాధానం ఇస్తున్నారని రోజుల తరబడి ఆఫీసు చుట్టు తిప్పించు కుంటున్నారని ఆఫీసులో ఎవరు ఏ హోదాలో పనిచేస్తున్నరో తెలిపే నేమ్ బోర్డ్స్ కూడా లేవని ఎప్పుడు చూసినా యేదో పనిచేసినట్లు హడావుడి చేస్తున్నారు. కానీ సర్టిఫికెట్లు మాత్రం సకాలంలో ఇవ్వడం లేదని కావున బాధ్యత లేకుండా ప్రవర్తిస్తున్న బాధ్యులైన ఎమ్మార్వో ఆఫీసు సిబ్బంది పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ హేమంత్, నాయకులు సాయి తేజ, యశ్వంత్, అన్వేష్, అఖిల్, రాకేష్ లు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ బండి రవిని పరామర్శించిన నాయకులు



నేటిధాత్రి, దేశాయిపేట :
గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎనుమాముల ప్రాంతానికి చెందిన సీనియర్ రిపోర్టర్ (టీవి5) బండి రవి తండ్రి బండి కుమారస్వామి ఇటీవల అనారోగ్యంతో మరణించగా, గురువారం 14వ డివిజన్ కు చెందిన ఎన్టీఆర్ నగర్, ఎస్ ఆర్ నగర్, సుందరయ్య నగర్ కు చెందిన వివిధ పార్టీల నాయకులు బండి రవితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బండి రవిని పరామర్శించిన వారిలో వివిధ పార్టీల నాయకులు ముడుసు నరసింహ, కేతిరి రాజశేఖర్, ఈర్ల రాజేందర్, కొత్తకొండ రాజు, పసులాది మల్లయ్య, ఉప్పునూతల రాజు, అంకేశ్వరపు సతీష్, తదితరులు ఉన్నారు.

## ఉద్యమకారుల ఫోరం (టఫ్) మండలశాఖ అధ్యక్షునిగా తంగేళ్ల భాస్కర్



నల్లబెల్లి, నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం నల్లబెల్లి మండల శాఖ అధ్యక్షునిగా మలిదశ ఉద్యమకారుడు తంగెళ్ల భాస్కర్ , ప్రధాన కార్యదర్శిగా కొయ్యడ కుమారస్వామి, కోశాధికారిగా ఓదెల రవి, అధికార ప్రతినిధిగా పల్లికొండ రవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు టఫ్ జిల్లా అధ్యక్షుడు నందగిరి రజనీకాంత్, రాష్ట్ర నాయకులు ఆకుల సాంబరావు పేర్కొన్నారు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తంగేళ్ల భాస్కర్ మాట్లాడుతు ఉద్యమకారుల హక్కులు నెరవేరేదాకా నిరంతరం కృషి చేస్తానని మండలంలోని తెలంగాణ ఉద్యమకారులను సంఘటితం చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రవేశ పెట్టిన విధంగా 250 చదరపు గజాల ఇంటి స్థలం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పెన్షన్ సౌకర్యం లాంటి పథకాలను వర్తింపజేసేదాకా పోరాటాన్ని ఉధృతం చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారులు అన్నగారిన వర్గాల అధ్యక్షుడు పరికి కోర్నేల్ మాదిగ, తెలంగాణ ఆకలి కేకల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు బొట్ల పవన్, గోనెల నరహరి, మామిండ్ల చిన్న ఐలయ్య, కొత్తగట్టు ప్రభాకర్, బొట్ల సారయ్య, పెద్ద బోయిన కొమురయ్య, నానభోయిన పోషాలు తదితరులు పాల్గొన్నారు.

## 27 డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం

పరకాల, నేటిధాత్రి :
హన్మకొండ జిల్లా పరకాలడిపో పరిధి లోని వివిధ మండలాల మరియు గ్రామాల ప్రజలకు, వ్యాపారస్తులకు, ఉద్యోగులకు మరియు విద్యార్థులకు 27తేదీన 3గంటల నుండి 4గంటల వరకు డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని నిర్వహింస్తున్నట్టు డిపో మేనేజర్ రవిచెందర్ తెలిపారు. కావున ప్రజలు, వ్యాపారస్తులు, ఉద్యోగులు మరియు విద్యార్థులు 7382926174 గల నెంబర్ కు డయల్ చేసి ఆర్టీసీ అభివృద్ధి తమ యొక్క అమూల్యమైన నలవలు, నూచనలు అదించాలని తెలిపారు.

## జిల్లా స్థాయి క్రీడోత్సవాలకు బిట్స్ విద్యార్థుల ఎంపిక



పరకాల, నేటిధాత్రి :
పరకాల పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రాంగణంలో నిర్వహించిన ఎస్జిఎఫ్ఐ మండల స్థాయి క్రీడోత్సవాలలో బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ విద్యార్థులు అండర్ 14 మరియు అండర్ 17 విభాగంలో కబడ్డీ, ఖో ఖో క్రీడలలో 11 మంది విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ పిండి యుగేందర్ తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులకు పాఠశాల చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్రప్రసాద్ రెడ్డి అభినందనలు తెలియజేస్తూ, క్రీడల ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణతో కూడినటువంటి జీవనం, మానసిక శారీరక ఉద్దీపనలను అందిస్తాయని, ఆటలు విద్యాపరమైన అనుకరణ లేదా మానసిక పాత్రను నిర్వహించడానికి తోడ్పడతాయని తెలియజేశారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు



**జమ్మికుంట, నేటిధాత్రి :**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మారుతీ నగర్ లో రజక సంఘం ఆధ్వర్యంలో గురువారం చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల సమర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తూ అమెనస్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్తామని ,చాకలి ఐలమ్మ యూనివర్సిటీ పేరు పెట్టినందుకు అలాగే ఐలమ్మ మనవరాలు ఇయిన శ్వేత గారికి ప్రభుత్వం హెూదా కల్పించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. జమ్మికుంట మునిపల్ చేర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు మాకు అండగా ఉంటూ చాకలి ఐలమ్మ విగ్రహానికి సహాయం చేస్తూ ప్రత్వం తరుపున కార్యక్రమం జరిపించినట్లు వెల్లడించారు . అదేవిధంగా కొత్తపల్లి, జమ్మికుంట పట్టణంలోని చాణిక్య డిగ్రీ కళాశాలలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్ పొన్నగంటి సారంగపాణి, అధ్యక్షుడు సదానందం, వైస్ ప్రెసిడెంట్ రాచమల్ల రవి, ప్రధానకార్యదర్శి బూరుగుపల్లి .రాము, పసునూరి .మల్లికార్జున్, బూరుగుపల్లి కిరణ్ ,ధర్ముల శంకర్ ,కాసుల.కిరణ్, కుమార్, ఓజ్జ శ్రీనివాస్, ముప్పు రాయబోసు, పూసల శ్రీనివాస్ , పసునుటీ ఐలయ్య, ఎల్కాపేలి శ్రీనివాస్.,చిన్నింటి నాగేందర్, పైతరి రామచందర్ ,సంపత్ శ్రీకాంత్, నాగరాజు, రాకేష్ రాజేష్ చందు.సదానందం మహేందర్ ,రమేష్ సంపత్ తదితరులు ఉన్నారు.

# తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించినందుకు ఫిర్యాదు

**వనపర్తి, నేటిధాత్రి:**

హైదరాబాదులో తెలుగు విశ్వవిద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును తొలగించి నందుకు నిరసనగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమర వాది లక్ష్మీనారాయణ పిలుపుమేరకు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కల్వ రాజు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఆదర్శ్ సురబికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కల్వరాజు కొత్తకోట ఎంపీపీ గుంత మౌనిక మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమర జీవి పొట్టి శ్రీరాములు హైదరాబాదులో తెలుగు విశ్వవిద్యాలయానికి ఆయన పేరు ను తొలగించి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టడంపై ఆవేదన వ్యక్తం చేశారు . కలెక్టర్ ను కలిసిన వారిలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ప్రత్యేక ఆహ్వానితు లు గోనూరు యాదగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ నాయకులు ఎస్ ఎల్ ఎన్ రమేష్ దాచ లక్ష్మీనారాయణ రైస్ మిల్ యజమాని అంగడి నరేందర్ రాజనగరం శాము సి పాండరయ్యా ఆత్మకూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కౌకుంట్ల బాలీశ్వర్ జిల్లా ఆర్యవైశ్య నేతలు పాల్గొన్నారు.

# ఎస్బిఐలో భీమా పొందండి నిశ్చింతగా ఉండండి

## ఆర్కేపి ఎస్బిఐ మేనేజర్ గోపాల్

రామకృష్ణాపూర్, నేటిధాత్రి: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ) ఆధ్వర్యంలో జనరల్ ఇన్సూరెన్స్ తీసు కొని ఇన్సూరెన్స్‌లో వర్తించే ఎలాంటి అనారోగ్య సమస్యలు వచ్చినా ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకుని ఇన్సూరెన్స్ డబ్బులు పొంది నిశ్చింతగా ఉండొచ్చని రామకృష్ణాపూర్ ఎస్బిఐ మేనేజర్ గోపాల్ అన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.... రామ కృష్ణాపూర్ ఎస్బిఐ బ్యాంకులో ఇన్సూరె న్స్ కలిగిన రమేష్ యొక్క కుమారుడు సాయిరాం కు తీవ్ర జ్వరం రావడంతో మంచిర్యాలలోని ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స తీసుకున్నాడనీ, ఆసుపత్రిలో 27



వేల బిల్ అయ్యిందని, అట్టి బిల్ ను ఎస్బిఐ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరు చేయ డం జరిగిందని, బిల్ చెక్ ను గురువారం సాయిరాం తండ్రి అయిన రమేష్ కు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ మేనేజర్ అరుణ్, బ్యాంక్ సిబ్బంది ప్రశాంత్, రమాదేవి, కార్తీక్, రాజేంద్రప్రసాద్, వెంకటేష్, తిరుపతి, చందు, లక్ష్మీ లు పాల్గొన్నారు.

# చిట్యాల (చాకలి) ఐలమ్మకు ఘన నివాళులు

**మంచిర్యాల, నేటిధాత్రి :**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పాత మంచి ర్యాలలో ఐలమ్మ గారి 129వ జయంతి సందర్భంగా పూలమాలతో ఘనంగా నివాళు లు అర్పించిన రజక, అంబేద్కర్ సంఘం నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు కుంటాల శంకర్ మాట్లాడుతూ చిట్యాల (చాకలి) ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలం గాణ వీర వనిత,1919లో వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కృష్ణాపురం గ్రామంలో ఓరుగంటి మల్లమ్మ సాయిలు నాలుగో సంతానముగా చాకలి ఐలమ్మ జన్మించింది. పాలకుర్తి కి చెందిన చిట్యాల నర్సయ్య తో ఐలమ్మ బాల్య వివాహం జరిగింది అప్పటికి ఆమె వయస్సు 13 ఏడ్లు, వీరికి 5 గురు కుమారులు ఇద్దరు కుమార్తెలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం, చాకలి కులవృత్తి వారికి జీవనాధారం 1940–1944 మధ్యకా లంలో విస్నూర్ లో దేశ్ ముఖ్ రజాకార్ల



అరాచకాలపై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టింది. ఐలమ్మ భూ పోరాటంతో మొదలుకొని సాయుధ రైతాంగ పోరాటంలో చివరి వరకు పోరాటం చేసి బడుగు బలహీన వర్గాల ప్రజలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ సెప్టెంబర్ 10–1985 న అనారోగ్యంతో పరమ వధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు కుంటాల శంకర్,రజక సంఘం నాయకులు నిమ్మరాజుల సత్యనారాయణ, శ్రీనివాస్,కుమార్, కటుకూరి శంకర్, మెరుగు అశోక్, రాజలింగు, రావుల తిరుపతి,నిమ్మ రాజుల సతీష్, పాల్గొన్నారు..

# నూతన ఎంఈఓ కు ఘనసన్మానం

**జమ్మికుంట, నేటిధాత్రి :**

జమ్మికుంట మండల విద్యాధికారిగా బాధ్యతలు తీసుసుకున్న శ్రీమతి మంతె న.హేమలతను ఎస్ టి యు జమ్మికుం ట మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు రజాక్ పాషా ప్రధానకార్యదర్శి పురుషోత్తం మూర్తి, అదనపు ప్రధానకార్యదర్శి శ్రీ కోట శ్యామ్ కుమార్ , జిల్లా నాయకులు శెట్టి రాజమౌళి,దేవునూరి రఘు , మండల అసోసియేట్ అధ్యక్షుడు శ్రీ మెడుదల



నాగరాజు, నాయకులు కుర్ర సమ్మయ్య, లోకిని తిరుపతి, శ్రీనివాస్,మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి మయంగా రేగుబల్లి ఇసుక ర్యాంపు

- నిబంధనలకు విరుద్ధంగా రేగుబల్లి ఇసుక ర్యాంపు నిర్వహణ.
- ఆధారాలు ఇచ్చిన అధికారుల చర్యలు శూన్యం.
- ఓ ప్రముఖ వ్యక్తి మధ్యర్తిత్వంలో ర్యాంపు నిర్వహణ.
- అంతా డొల్లే.. అయినా పట్టించుకోని అధికారులు.
- జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవోలు చర్యలు తీసుకోవాలి

**భద్రాచలం, నేటిధాత్రి :**

భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం మండలం రేగు బల్లి గ్రామంలో ప్రభుత్వం నందులుచలక గ్రామపం చాయతీ లోని కొంతమంది గిరిజన వ్యక్తులు ఏర్పాటు చేసుకున్న ఇసుక సొసైటీకి ర్యాంపు నిర్వహణ బాధ్యతలు అప్పజెప్పారు. ఈ ర్యాంపు వరదలకు ముందు నుండి అనేక వివాదాలకు కేంద్ర బిందువుగా మారింది. ఆంధ్ర ప్రాంతానికి చెందిన కొంతమంది ఇసుక వ్యాపారులు భద్రాచలం పట్టణంలోని ఓ ప్రముఖ వ్యక్తి కలిసి గిరిజ నుల వద్ద నుండి ర్యాంపు తీసుకొని నడిపిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జూన్ నెలలోనే నియమ నిబంధనలకు విరుద్ధంగా గోదావరి నదిలోకి ప్రొక్లైన్ల ద్వారా ఇసుకను తవ్వి లారీలలో ఒడ్డు పైకి చేర్చి డంపు చేస్తున్నారని అప్పటి తాసిల్దార్ దుమ్ముగూడెం వారికి పూర్తి ఆధారాలతో తెలియజేసిన పట్టించుకున్న పాపాన పోలేదు. లారీల ద్వారా తమ ఇష్టం వచ్చినట్లు ఒడ్డు పైకి చట్ట విరుద్ధంగా వందలాది ట్రిప్పులను తోలి అక్రమ మార్గంలో స్టాక్ ఏర్పరచుకుంటే దానికి ఇప్పుడు ప్రభుత్వం అమ్ముకోవడానికి అనుమతులు ఇవ్వడం విడ్డూరంగా ఉంది. గిరిజను లకు జీవనోపాధి కొరకై ఇచ్చిన ఇసుక రాంప్ ను గిరిజనేతర వ్యక్తులు అక్రమ మార్గంలో నడుపుతూ కోట్ల రూపాయ లను సంపాదిస్తున్నా టిఎస్ఎండిసి, రెవెన్యూ, మైనింగ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం చూస్తుం టే అందరికీ ఆమ్యామ్యాలు అందా



యనే ప్రజలు చర్చించుకుంటున్నారు. అసలే కొన్ని రోజులుగా ఇసుక రాంపులలో కోట్లాది రూపాయల అవినీతి జరిగిందనే కథనాలు దర్శనమిస్తున్న అధికారులు ర్యాంపుల నిర్వహణపై తగు శ్రద్ధ చూపడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తక్షణమే ఈ ఇసుక ర్యాంపు పై సమగ్ర విచారణ చేసి బినామీలపై కఠిన చర్యలు తీసుకొని గిరిజన ప్రజలకు న్యాయం చేకూర్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుకలు



**గొల్లపల్లి, నేటిధాత్రి:**

భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక తెలంగాణ వీర వనిత చాకలి( చిట్యాల) ఐలమ్మ 129 వ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు కలకోట సత్యం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి తరం సాయుధ ఉద్యమ కారురాలని తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలకంగా పని చేశారని దొరల పెత్తందారుల ఎదిరించి దున్నేవాడికి భూమి కావాలని నినాదంతో పేదలందరికీ భూములు పంచే విధంగా ఉద్యమం చేపట్టారని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, బిజెపి మండల అధ్యక్షులు కట్ట మహేష్,నర్సాపురం రవీందర్, మారం రాజశేఖర్, ముస్కు లింగారెడ్డి, రజక సంఘం సభ్యులు నేరెళ్ల మహేష్, సాతల సత్యనారాయణ, సాతల మహేష్, భూమయ్య, తిరుపతి, నరసయ్య, పెదరామయ్య, కటుకూరు రాములు, చంద్రయ్య మాజీ సర్పంచ్ లు, మాజీ ఉప సర్పంచ్ లు, ఏఎంసీ డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**గొల్లపల్లి, నేటిధాత్రి :**

ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేర కు ప్రజల వద్దకు ప్రజా ప్రభుత్వ పాలన లో ప్రజల ఇంటికి వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ప్రభు త్వం నుండి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మామిడిపెల్లి రమేష్ చేతుల మీదుగా లబ్ధిదారులు మిల్కూరు కిషన్ 15000 వేల రూపాయల చెక్కును అలాగే బురుగు పెల్లి రాజయ్య 25000, కొమటెడ్డి తిరుపతి 25000,దీకొండ రవీందర్ 11000 వేల రూపాయల విలువగల



సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ కు లబ్ధిదారులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ అత్తెన శివయ్య, మాజీ ఉపసర్పంచ్ అత్తెన శివరాజ0, కాంగ్రెస్ నాయకులు బొలిశెట్టి నరేష్, రాజు మల్లేశం, రాజు రెడ్డి, బంగుడపు తిరుపతి, బంగుడపు రాజిరెడ్డి, రాజం మొండయ్య, రాజం కొమురయ్య, మల్లేశం, పరశురాం, రేగుంట బాబు, రాజం రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా తరహాలో ఆక్రమిత దుకాణాలను తొలగిస్తున్న పంచాయతీ అధికారులు

**భద్రాచలం, నేటిధాత్రి :**

ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి, గత 60 సంవత్సరాలుగా దుఖాణాలను ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్న సముదాయాన్ని జె.సి.బి ల సహాయం తో తొలగించే ప్రక్రియ చేపట్టిన అధికా రులు. భద్రాచలం పట్టణంలోని ఆర్టిస్ట్ సందులో ఉన్న ప్రభుత్వ స్థలంలో అధికా రులు పోలీసు భవనాన్ని నిర్మించ తలపె ట్టిన నేపథ్యంలో ఈరోజు తొలగింపు చర్యలు చేపట్టినట్లు సమాచారం. ఇప్ప టికే సుమారు 10 దుఖాణాలను తొల గించడంతో గత కొన్ని యండ్లగా ఇక్క డే వ్యాపారాలు చేస్తున్నవారు తీవ్ర ఆవే



దన వ్యక్తం చేస్తున్నారు. ఇదే తరహాలో బాడా బాబులు అక్రమించి భవనాలు నిర్మించిన ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టారని, వారిని కూడా తొలగించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. ఐతే అక్రమణలను తొలగించమని ముందుస్తుగానే సమాచారము అందించమంటున్న పంచాయతీ అధికారులు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

- తొలి భూపోరాటానికి నాంది పలికిన వీరవనిత
- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి

**శాయంపేట, నేటిధాత్రి:**

హనుమకొండ జిల్లా శాయం పేట మండల కేంద్రంలో తెలంగాణ తొలి భూపోరా టానికి నాంది పలికిన వీర వనిత చాకలి(చిట్యాల) ఐలమ్మ అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. గురు వారం ఐలమ్మ జయంతి సంద ర్భంగా మండల కేంద్రంలోని ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటంలో ఐలమ్మ చూపిన తెగువ అందరికీ ఆదర్శమని అన్నారు. గడీల వ్యవస్థపై గలమెత్తి పోరాడిన ఐలమ్మ బహుజన ఆత్మ గౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక అని కొనియాడారు.



నేటి యువత ఆమెను ఆదర్శంగా తీసుకొని. అవినీతి అన్యాయంపై పోరాడాల న్నారుఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు చిందం రవి, నిమ్మల రమేష్, మారపెల్లి వరదరాజు, రాజేందర్, మార్కండేయ,బాసాని రవి, చిరంజీవి,రాజయ్య, భిక్షపతి, వెంకటరమణ,వీరన్న, తిరుపతి శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయ ఆవరణలో చాకలి ఐలమ్మ 129 వ జియంతి

**వనపర్తి, నేటిధాత్రి :**

తెలంగాణ వీర నారి చాకలి ఐలమ్మ గొప్ప స్ఫూర్తి ప్రదాత అని రాష్ట్ర ప్రణాళి క సంఘం ఉపాధ్యక్షుడు డా జి. చిన్నా రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ 129వ జయంతిని గురువారం ఉదయం సమీ కృత వనపర్తి జిల్లా కార్యాలయాల సము దాయం ప్రాంగణంలో బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి పూల మాల వేసి ఘనంగా నివాళుల్పిం చారు. ఈ సందర్భంగా ప్రణాళిక సం ఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నా రెడ్డి మాట్లా డుతూ నిజాం సర్కారు కాలం లో చాకలి ఐలమ్మ కౌలుకు భూమి తీసుకొని పం డించిన పంటకు అన్యాయంగా శిస్తు అని చెప్పి దోచుకువెళుతుంటే మహిళ అయినప్పటికీని వెరవకుండా అన్యా యానికి ఎదురొడ్డి పోరాడిందని ఆమె



తో పాటు చుట్టూపక్కల గ్రామాల ప్రజలతో కలిసి ఒక ఉద్యమమే నడిపిందని గుర్తు చేశారు. అందుకే ఆమెను వీర నారి ఐలమ్మ అని పిలుచుకుంటాము అన్నారు. ఆ కాలంలో లోనే ఎందరికో ఆదర్శమూర్తి అయి ఉద్యమాలు చేసిందన్నారు.ఎలాంటి సౌకర్యాలు లేని ఆ రోజుల్లో ఉద్యమకారులను ఒక్క తాటిపైకి తెచ్చి దేశముఖ్ లకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం వీర నారి చాకలి ఐలమ్మ కు జయంతి ఉత్సవాలు వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, బి.సి. సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి బి. సుబ్బారెడ్డి, రా చాల యుగందర్ గౌడ్ బి.సి పొలిటికల్ జె ఏ సి చైర్మెన్, కోళ్ళ వెంకటేష్ దళిత నాయకులు, రజక సంఘ నాయకులు తెనేటి. ఆంజనేయులు జి జె .శ్రీనివాసులు,మహేష్ కుమార్, రవి, శ్రీనివాసులు, సి కొండన్న, తిరుమలేష్ భీముడు, శ్యామ్ కుమార్, డి శ్రీను ఆర్మీ చంద్రమౌళి, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు నివాళులు అర్పించారు.

# ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు కాదు.. కె.డి నాగరాజు

- మాదిగల పట్ల వివక్షత చూపిన ఎమ్మెల్యే నాగరాజు
- ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు వెంటనే రాజీనామా చెయ్యాలి
- ఒక్క మాలలే ఓట్లేస్తే గెలిచినా అనడం సిగ్గుచేటు
- ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ
- ఎమ్మెల్యే ను కె.డి నాగరాజుగా ప్రకటిస్తున్నామన్న ఎం.ఆర్.పి.ఎస్...

**వర్ధన్నపేట (వరంగల్ జిల్లా), నేటిధాత్రి:**

మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు గురు వారం నాడు వర్ధన్నపేట మండల కేంద్రం లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ మాల ఉ ద్యోగస్తుల సమావేశంలో మాదిగలను కించేపర్చేలా ఎబీసీడీ వర్గీకరణకు వ్యతిరే కంగా మాట్లాడిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగ రాజు వెంటనే రాజీనామా చెయ్యాలి డిమా ండ్ చేయడం జరిగింది. వర్ధన్నపేట నియోజకవర్గంలో మాలల ఓట్లు 6000 ఉంటే మాదిగల ఓట్లు 60000 వేలు ఉ న్నవి ఒక్క మాలలే ఓట్లేస్తే గెలిచినా అన డం సిగ్గుచేటని ఎమార్పీఎస్ వరంగల్ జిల్లా ఇంచార్జ్ మహేందర్ మాదిగ అన్నా రు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జీలతో ఇచ్చిన ఎబీసీడీ వర్గీకరణ తీర్పును అపహాస్యం చేసేలా మాట్లాడటం సిగ్గుచేటని మాదిగల పట్ల వివక్షత చూపిన ఎమ్మెల్యే నాగరాజు




వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మరియు అంబేద్కర్ వాదిని అని చెప్పుకునే ఎమ్మెల్యే నాగరాజు అంబేద్కర్ సామాజిక న్యాయా సూత్రం వ్యతిరేకంగా వ్యవహరిస్తూ ఒక మాలవర్గమే రిజర్వేషన్ ఫలాలు తినాలని మాట్లా డడం సిగ్గుచేటని ఆయన అంబేద్కర్ వాది కాదని దీన్ని బట్టి రుజువైంది ఇప్పటికై నా అంబేద్కర్ వాదులు అని చెప్పుకునే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అన్ని వర్గాల ప్రజలారా ప్రజాస్వామిక వాదులారా దళిత గిరిజనులారా అన్ని పార్టీలో ఉండే మాదిగ మాదిగ ఉప కులాల నాయకులారా అప్రమత్తం కండి చైతన్యవంతుల్కై బూటకపు మాటలు చెప్పే నాయకులను తరిమికొడదాం భవిష్యత్ కార్యచరణ రూపొందిద్దాం ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాసాని గోపాల్ మాదిగ ,ఎం ఎస్ పి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి, గోలి సుధాకర్ మాదిగ ,ఎమ్మార్పీ ఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా ధర్మయ్య మాదిగ ఎంఎస్పి జిల్లా కార్య దర్శి, బిర్రు గోపాల్ మాదిగ ,ఎం ఎస్ పి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ,బిర్రు బిక్షపతి మాదిగ ,ఎం ఎస్ పి వర్ధన్నపేట మండల నాయకులు ,గోలి రాజు మాదిగ ,ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# లేబర్ కోడ్‌ల ప్రతుల దగ్ధం




**హసన్ పర్తి / నేటిధాత్రి :**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఆ జీవో కాపీలను హసన్పర్తి మండల కేంద్రంలో దగ్ధం చేయడం జరి గింది. ఈ సందర్భంగా సిఐటియు హసన్పర్తి మండల కన్వీనర్ పుల్ల అశోక్ మాట్లాడుతూ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం 2019లో వేతనాల కోడ్ 2020లో ఐ ఆర్ కోడ్, ఓఎస్ హెచ్ కోడ్, సామాజిక భద్రతా కోడ్ మొత్తం నాలుగు లేబర్ కోడ్‌లను పార్లమెంట్లో ఆమోదించద్దని వాటిని వెంటనే రద్దుచేసి ముందు ఉన్న 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు నాలుగు లేబర్ కోడులను తెచ్చి బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గ హక్కులను విదేశీ స్వదేశీ పెట్టుబడి దారులకు కట్టబెట్టిందని అన్నారు వాటివల్ల కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టం వాటిల్లిందని పార్లమెంటులో ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చలు జరపకుండా యాజమాన్యాలకు కొమ్ము కాసిందని, గత నాలుగు సంవత్స రాలుగా ఈ లేబర్ కోడ్ లను రద్దు చేయాలని రెండుసార్లు దేశవ్యాప్త సమ్మెలు సమరశీల ఉద్యమాలు జరిగినప్పటికీ బిజెపి ప్రభుత్వం లెక్క చేయలేదని విమర్శించారు. ప్రస్తుతము ఉన్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికుల చట్టపరమైన కనీస హక్కుల ను హరిస్తున్నదని వీటివల్ల ప్రభుత్వంగా కార్మికులు మరియు ట్రేడ్ యూనియన్లు హక్కులు కోల్పోతాయని జీతాల పెంపుదల కోసం కార్మికుల కున్న బీర సారాల హక్కును కోల్పోయే ప్రమాదం ఉన్నదని కొత్త ట్రేడ్ యూనియన్ల నమోదు ప్రక్రియపై తీవ్ర ఆంక్షలు విధించ బడతాయని ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రేషన్ రద్దు చేయడానికి రిజిస్ట్రార్లకు విస్తృత అధికారాలు కల్పించ బడ్డాయని కేంద్ర లేదా రాష్ట్ర కార్మిక మంత్రిత్వ శాఖ ద్వారా నిర్వహించ బడుతున్న ప్రస్తుత ధ్రువీకరణ వ్యవస్థ తొల గించబడి ట్రేడ్ యూనియన్ నమోదును నిర్వహించడం చాలా కష్టమని 300 కంటే తక్కువ కార్మికులు పనిచేసే పరిశ్రమలకు స్టాండింగ్ ఆర్డర్స్ వర్తించవని ఆవేదన వ్యక్తం చేశారు కావున తక్షణమే లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో మండల కమిటీ సభ్యులు కనక స్వామి బాబు, రాజు, రాజయ్య, బాబు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభను విజయవంత చేయండి

**గణపురం, నేటిధాత్రి :**

గణపురం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో రేపు పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మహాజన సమావేశం నిర్వహించనున్నట్లు పిఏసిఎస్ నేటి ధాత్రి పత్రికతో మాట్లాడుతూ మహాజన సభకు పాలకవర్గ సభ్యులు సంఘ సభ్యులు పుర ప్రముఖులు రైతులు నాయకులు శుక్రవారం 12 గంటలకు సమావేశం కు హాజరు కావలసిందిగా వారు అన్నారు.



# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు




**గంగాధర, నేటిధాత్రి :**
ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల గంగాధర లో చాకలి ఐలమ్మ గారి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రిన్సిపాల్ ఏ. సత్యనా రాంజనేయ మాట్లాడుతూ సాకలి ఐలమ్మ గారి జీవితం అందరికీ ఆదర్శప్రాయమని, తెలంగాణ ఖ్యాతిని తెలంగాణ పోరాట పటిమను ప్రపంచానికి తెలియజేసిన వీర మహిళా చాకలి ఐలమ్మ అని కొనియాడారు. అనంతరం ఎన్ఎస్ పి.ఓ.(%చీూ ా.ా) % ఎల్. సురేష్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం పేదల విముక్తి కోసం పోరాటం సలిపిన మహా వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు అనేక మంది స్త్రీలను మేల్కొల్పి దున్నేవారికి భూమి దక్కాలని, సమాజంలో అసమాన తలను తొలగించాలని తన జీవితకాలం ఉద్యమం కొనసాగించారు. ఆమె అందించిన పూర్తి సహకారం నేటి మహిళా లోకానికి ఎంతగానో తోడ్పడుతుందని, చాకలి ఐలమ్మ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని అందరూ ముందుకు నడవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మానం



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో నూతనంగా నియమించబడిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ళనరసింహ గౌడ్ ను జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పార్టీకి కష్టపడి పని చేస్తున్న వారిని పార్టీ గుర్తించి వారికి సరైన పదవి ఇవ్వడం జరుగుతుందని అలాంటి నరసింగం గౌడ్ ను ప్రభుత్వం గుర్తించి ఆయనకు పదవి ఇవ్వడం అలాగే మండలంలో డైరెక్టర్ పదవులు ఇవ్వడం జరిగిందని తెలియజేస్తూ అలాగే పార్టీ నుండి డైరెక్టర్గా పొన్నాల పర్శరాములను శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగిందని ఇట్టి సన్మాన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మీరాల శ్రీనివాస్ బైరివేణి రాము మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ కలెక్టర్ ఇచ్చిన తప్పుడు ఉత్తర్వులను రద్దు చేయాలి

➤మాపై దాడి చేసిన ఎస్ఐ ని వెంటనే సస్పెండ్ చేయాలి
➤రైతులు చీర్ల లక్ష్మి పోచిరెడ్డి లచ్చిరెడ్డి



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామం రైతులు చీర్ల లక్ష్మి పోచిరెడ్డి తండ్రి పేరు లచ్చిరెడ్డి బొమ్మ పూర్ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 98 భూమి విస్తీర్ణం 2.4 గుంటలు భూమిలో దాదాపు 1998 సంవత్సరం నుండి కాస్త చేసుకుంటున్నాము బొమ్మపూర్ వాస్తవులు కంకణాల అరుణ భర్త రవీందర్ రెడ్డి పేరుపై భూమి సర్వేనెంబర్ నమోదయింది రికార్డులో ఉన్న సర్వే నెంబర్లు వెంటనే తొలగించాలని జిల్లా కలెక్టర్ కోరుతున్నాం బొమ్మపూర్ గ్రామస్తుల సమక్షంలో పంచాయతీ చేయడం జరిగింది గ్రామస్తులు ఈ భూమి లచ్చిరెడ్డి లక్ష్మి వాళ్లకే చెందుతుందని గ్రామస్తులు తీర్పు ఇవ్వడం జరిగింది ఈ భూమి కేసు హైకోర్టులో పిటిషన్ వేసినాము కానీ కంకణాల అరుణ రవీందర్ రెడ్డి ఈ భూమి మా పేరుపై పహాని నఖలిలో ఉంది అని జిల్లా అడిషనల్ కలెక్టర్ చెప్పడం జరిగింది. దానితో జిల్లా అడిషనల్ కలెక్టర్ నిజ నిర్ధారణ తెలుసుకోకుండా ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది ఇచ్చినటువంటి ఉత్తర్వులను మహాదేవపూర్ స్థానిక ఎస్సైకి ఇవ్వడం జరిగింది. దానితో మా భూమిని పైకి ఎస్సై వచ్చి 70 వేల రూపాయల ఆస్తి నష్టం చేసినారు కావున వెంటనే జిల్లా అడిషనల్ కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలి మాపై దాడి చేసిన ఎస్ఐని సస్పెండ్ చేయాలని పోచిరెడ్డి లచ్చిరెడ్డి లక్ష్మి రైతులు కోరుతున్నాం.

# తక్షణమే రైతు భరోసా నిధులు రైతు ఖాతాల్లో వెయ్యాలి




**గుండాల (భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి :**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ ఎలాంటి ఆంక్షలు లేకుండా చెయ్యాలని, కొత్త రుణాలు మంజూరు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) మండల అధ్యక్షులు బచ్చల సారన్న డిమాండ్ చేశారు. గురువారం గుండాల మండల కేంద్రంలో జరిగిన అఖిల భారత రైతు కూలి సంఘం (ఏ ఐ కే ఎం ఎస్) మండల కమిటీ సమావేశంలో తను మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసిందని ఈ వాగ్దానాలు అమలు చేయడంలో విఫలం అయిందని ఆరోపించారు. వర్షకాలం ప్రారంభమై నాలుగు నెలలు అవుతున్నప్పటికీ రైతు భరోసా రైతుల ఖాతాలో వేయకపోవడంతో రైతులకు పెట్టుబడికి డబ్బులు లేక ప్రైవేట్ వ్యాపారస్తులని ఆశ్రయించాల్సి వచ్చిందని రైతు భరోసా పథకం ద్వారా వెంటనే ఎకరాకు 7500 రూపాయలు రైతు ఖాతాలో వేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ పథకం నత్త నడకన నడుస్తుందని తక్షణం రెండు లక్షల రూపాయలు తీసుకున్న రైతులకు కూడా రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల మొదటి వారంలో కురిసిన భారీ వర్షాల మూలంగా రాష్ట్రవ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులకు మొక్కజొన్న, వరి పంటకు 50 వేల రూపాయలు, మిర్చి పత్తి పంటలకు లక్ష రూపాయలు ఎక్స్గ్రేషన్ చెల్లించాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకెఎంఎస్ నాయకులు జిల్లా నాయకులు కొమరం సీతారాములు, గడ్డం లాలయ్య, మరియు మండల నాయకులు ఈసం మంగన్న, పాయం ఎల్లన్న, కల్తి మల్లన్న, వాగబోయిన సుందర్రావు, పర్శిక పొట్టయ్య, గోగ్గల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# విలీన గ్రామాల అభ్యర్థులకు న్యాయం చేయండి



**సిరిసిల్ల, నేటిధాత్రి:**
సిరిసిల్ల పరిధిలో రేషన్ షాపుల నిర్వాహకుల నియామకానికి గత నెల 29 తేది నాడు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. ఈ నోటిఫికేషన్ లో సిరిసిల్ల విలీన గ్రామాలైన రగుడు,చంద్రంపేట, చిన్నబోనాల, ముష్టిపల్లి, పెద్దూర్, సర్ధపూర్ గ్రామాలు కూడా కలవు. కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారం అర్హులు అందరు అప్లై చేసుకోవాలని తెలిపారు. వ్రాత పరీక్ష తదుపరి ఇంటర్వ్యూ పద్ధతుల ద్వారా అర్హులను ఎంపిక చేస్తామని చెప్పడం జరిగింది. అయితే విలీన గ్రామాల అర్హత కలిగిన అభ్యర్థులు అందరు అప్లై చేసుకున్నారు. వ్రాత పరీక్ష, ఇంటర్వ్యూ లకు హాజరైనారు, తీరా చూస్తే గ్రామంలోని స్థానిక అభ్యర్థులకు కాకుండా సిరిసిల్ల పట్టణంలోని గ్రామ స్థానికతలేని వ్యక్తులకు షాప్లు కేటాయిస్తున్నట్లు ప్రకటన వెలువరించడం జరిగింది. దీన్ని వ్యతిరేకిస్తూ ఈరోజు సిరిసిల్ల విలీన గ్రామాల కౌన్సిలర్లు అందరు కలెక్టర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నోటిఫికేషన్లో అభ్యర్థి చౌకధరల దుకాణం యొక్క గ్రామ నివాసి అయి ఉండవలెను అని పేర్కొన్నారు. కానీ గ్రామ నివాసి కానటువంటి వారిని ఎంపిక చేశారు. మా గ్రామంలో అర్హులైన అభ్యర్థులు ఉండగా ఇతరులకి కేటాయించడాన్ని విలీన గ్రామాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారనీ అన్నారు. ఈ నిర్ణయం ద్వారా మా గ్రామాలలోని నిరుద్యోగులైన అర్హత కలిగిన అభ్యర్థులకు అన్యాయం జరుగుతుంది కనుక విలీన గ్రామాల రేషన్ షాపులను గ్రామాలకు చెందిన అర్హులైన అభ్యర్థులకు కేటాయించాల్సిందిగా కలెక్టర్ ని కోరగా పరిశీలిస్తామని చెప్పారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో విలీన గ్రామాల నాయకులు పోచవేని ఎల్లయ్య, పాతూరి రాజిరెడ్డి, బుర్ర మల్లికార్జున్ గౌడ్, ఒగ్గు రాజేశం, ఎరవెల్లి రమణారావు, నర్మేట ప్రభుదాస్, ఎల్లం లు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివి

**సీపీఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్**



**నల్లగొండ జిల్లా, నేటిధాత్రి :**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ సేవలు మరువ లేనివని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్అన్నారు. గురువారంచండూరు మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ జయంతిని సిపిఎం చండూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,భూమికోసం భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం దొరల పెత్తందారులకు, నిజాం నవాబులకు వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని ఆయన అన్నారు. చాకలి ఐలమ్మ వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామంలో చాకలి ఐలమ్మ జన్మించారు అని, పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో అయిలమ్మకు బాల్య వివాహం జరిగిందని ఆయన అన్నారు. వీరిది ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం కావడం, వీరి కులవృత్తిగా చాకలి వృత్తిని నిర్వహించేవారని ఆయన అన్నారు.. 1940 నుండి 1944 కాలంలో విసునూర్ దేశ్ముఖ్ మరియు రజాకార్లకు వ్యతిరేకంగా ఎర్ర జెండా పట్టింది చాకలి ఐలమ్మ అని ఆయన అన్నారు.. అగ్రకులాల స్త్రీలు వారిని కూడా దొర అని పిలిపించుకునేవారి వారి సంస్కృతికి చరమగీతం పాడారు అయిలమ్మ అని, ఈభూమి నాది పండిన పంట నాదని, దొర ఎవ్వడు అని, నా ప్రాణం పోయాకే ఈ పంట భూమి దక్కించుకోగలర ని ఆయన అన్నారు. ఆనాడు చాకలి ఐలమ్మ విస్నూర్ దేశ్ముఖ్, రాపాక రామచంద్రారెడ్డిల గూండాలను కొంగు నడుముకు చుట్టి కొడవలి చేత బట్టి తరిమికొట్టారని ఆయన అన్నారు. జనగామ తాలూకా ఆరుట్ల రామచంద్రారెడ్డి నాయకత్వంలో ఆంధ్ర మహాసభలను పెట్టి ఎర్రజెండా చేపట్టి దొరల ఆధిపత్యాన్ని ఊరూరాచాటి చెప్పారనిఆయన అన్నారు. తెలంగాణ తొలి దశ స్వాతంత్ర పోరాటంలో, భూమికోసం భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అనివారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులుకట్ట లింగస్వామి,సిపిఎం సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య,వెంకటేశం, సిపిఎం నాయకులుఈరటి వెంకన్న, హమాలి యూనియన్ నాయకులు కావలి వెంకన్న, పుల్కరం అంజయ్య, శేఖర్, జగన్, బొమ్మర గోని లింగస్వామి, కుమార్, పుల్కరం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
భూపాలపల్లి మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని కారల్ మార్క్స్ కాలనీ, పోలీస్ స్టేషన్ రోడ్డు, ఎమ్మార్వో రోడ్డులో టీయూఎఫ్ఐడిసి నిధులతో ఫేజ్ 5 కింద సుమారు రూ. 140 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు జెడ్పి సీఈఓ, జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) విజయలక్ష్మితో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపనలు చేశారు. రూ. 30 లక్షలతో కారల్ మార్క్స్ కాలనీ లో అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా, రూ. 50 లక్షలతో పోలీస్ స్టేషన్ రోడ్డులో రోడ్డుకిరువైపులా సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చివరగా, రూ. 60 లక్షలతో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం నుండి ఎమ్మార్వో ఆఫీస్ రోడ్డులో బీటీ రోడ్డు వైడనింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి కొరకు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నట్లు తెలిపారు. భూపాలపల్లి మున్సిపాలిటీ తో పాటు, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. సదరు గుత్తేదారు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ వెంక రాణి సిద్దు వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ రెడ్డి 24 వ వార్డు కౌన్సిలర్ శిల్ప అనిల్ దాట్ల శ్రీనివాసు కో ఆప్షన్ సభ్యుడు ఇర్ఫాన్ అశోక్ పలువురు అధికారులు, కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన




**జమ్మికుంట, నేటిధాత్రి:**
జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రపరిధిలోని అభాది జమ్మికుంట బి సి కాలనీలో డాక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. 77మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 5 గురు జ్వర పీడితులను గుర్తించి వారికి ఆర్ డీ టి కిట్స్ ద్వారా డెంగీ మరియు మలేరియా నిర్ధారణ పరీక్షలు చేసినారు. అదేవిధంగా డాక్టర్ చందన ఆధ్వర్యంలో జమ్మికుంట కృష్ణాకాలనీ లో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమములో భాగంగా వైద్య శిబిరం నిర్వహించి నారు. శిబిరం నకు వచ్చిన 63 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసినారు. 3 గురు జ్వర పీడితులకు రక్త నమూనాలను సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షల కొరకు ల్యాబ్కి పంపించినారు. అదేవిధంగా వరల్డ్ ఎన్విరాన్మెంటల్ హెల్త్ డే సందర్భముగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వావిలాల మరియు అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో వైద్య శిబిరాలు, స్వచ్ఛనం పచ్చదనం, శ్రమదానం, మొక్కలు నాటడం కార్యక్రమాములను నిర్వహించడం జరిగినది. పర్యావరణ పరిరక్షణ మరియు ప్లాస్టిక్ నిషేధం అవగాహన కల్పించడం జరిగింది. సీజనల్ వ్యాధుల పై, వ్యక్తి గత పరిశుభ్రత పై మరియు పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించనైనది. ఈ కార్యక్రమాలలో డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ చందన, డాక్టర్ హిమబిందు, డాక్టర్ ఫర్హానుద్దీన్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్ వైజర్స్ అరుణ, రత్న కుమారి, రామక్రిష్ణ ల్యాబ్ టెక్నీషియన్, శ్రీధర్ ఫార్మసిస్ట్, సాయికుమార్ స్టాఫ్ నర్స్, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, %ూాఅఎం% సరళ, సజీదాపర్వీన, రమ, వాణిశ్రీ మరియు ఆశకార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# దశదిన కర్మలకి ఆర్థిక సహాయం అందజేత

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్**



**కరకగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలం, కరకగూడెం గ్రామానికి చెందిన గొగ్గలి శారద ఇటీవల మరణించగా స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించి,అలాగే రఘునాథపాలెం గ్రామానికి చెందిన జాడి నరసమ్మ ఇటీవల మరణించగా విషయం తెలుసుకొని స్వగృహానికి వెళ్లి పరామర్శించి దశదిన కర్మలకు నిమిత్తం కుటుంబ సభ్యులకు 25 కేజీల బియ్యం అందించిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు చందా రత్నమ్మ మండల నాయకులు భుక్య అర్జున్ గారు, షెక్ రఫీ , నవీన్ గారు, గోగు రమేష్ , కార్యకర్తలు, యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# పోరాట యోధురాలు చాకలి ఐలమ్మకు నివాళులు : ఎస్పీ



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
మహబూబ్ నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నందు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్. ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించరు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... తెలంగాణ ఉత్సకారిణి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. చాకలి ఐలమ్మ జయంతి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 26న జరుపుకుంటారు. చాకలి ఐలమ్మ తెలంగాణా ప్రాంతంలో జాతిపరమైన విముక్తి పోరాటంలో ప్రముఖంగా నిలిచిన మహిళా నాయకురాలు. ఆమె తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటంలో, జమీందారీ వ్యవస్థ మరియు నిర్బంధ విధానాలకు వ్యతిరేకంగా పోరాడి, సామాజిక న్యాయం కోసం ప్రతీకగా నిలిచారు. ఆమె జయంతిని ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకుంటూ, ఆమె పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటారు, ముఖ్యంగా తెలంగాణా రాష్ట్రంలో, మహిళా సాధికారత మరియు సామాజిక న్యాయం కోసం ఆమె అందించిన కృషిని గుర్తు చేసుకుంటారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, ఆర్ ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీసీఆర్ బీ డీఎస్పీ రమణా రెడ్డి, ఎ ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, వర్టికల్ డీఎస్పీ సుదర్శన్, ఎస్ బి ఇన్స్పెక్టర్ శివ కుమార్, ఆర్ ఐ.కృష్ణయ్య మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ129 జయంతి వేడుకలు




**కరకగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.. నేటిధాత్రి..**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం గురువారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ నాగప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ129 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వీరవనిత శాలి చాకలి ఐలమ్మ ఆనాడు నిరంకుశ నిజం రాజాకారులను దేశ్ ముక్ లను ఎదుర్కొన్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగప్రసాద్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సిద్దిపేట- ఎల్కతుర్తి జాతీయ రహదారిపై సిపిఐ రాస్తారోకో

➤ఎల్కతుర్తి - సిద్దిపేట హైవే కాంట్రాక్ట్ పై చర్యలు తీసుకోండి
➤సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్




**భీమదేవరపల్లి, నేటిధాత్రి :**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామం జాతీయ రహదారిపై భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల సిపిఐ నాయకులతో కలిసి హైవే నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామం శివారు వద్ద ప్రధాన రహదారిపై సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. దీంతో రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రామయ్య పేట నుండి ఎల్కతుర్తి చేపట్టిన నూతన జాతీయ రహదారి 765 నెంబరు హైవే పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ నత్తనడక పనులు, నాణ్యతను పాటించడం లేదని, తద్వారా రోడ్డు నిర్మాణం పూర్తి కాకముందే రోడ్డుపైన గుంతలు,రోడ్డు ధ్వంసం అవుతున్నదన్నారు. కాంట్రాక్టు పనులు దక్కించుకుని సంవత్సరాలు గడుస్తున్నా పనులు సకాలంలో పూర్తి చేయకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యము వహిస్తున్నాడని, తద్వారా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మద్యం సేవించి ఓవర్ స్పీడ్ తో నడుపుతున్న వాహనాలు ఈ రోడ్డుపైన అనేక ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయినారు. రోడ్డు పై కంకర తేలి, దుమ్ము, దూళీతో సమీప గ్రామాల ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అన్నారు. ఈ హైవే పై ఓవర్ లోడ్ వాహనాలు నియాంత్రిచాలని, రోడ్డు సకాలంలో పూర్తి కాకపోవడంతో నిత్యం జరుగుతున్న ప్రమాదాలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. నాసిరకం పనులు నిర్వహిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సదరు కాంట్రాక్టర్ ను ప్రభుత్వం బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆదరి శ్రీనివాస్ ,జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు ఊటుకూరి రాములు,కర్రె లక్ష్మణ్, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని అడ్డుకుంటున్న నిషేధిత మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు

**గుండాల సిఐ రవీందర్**



**గుండాల (భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి :**
మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా మండలంలోని దామెర తోగు గ్రామాన్ని గుండాల సీఐ రవీందర్ విజిటింగ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఎవరైన అనుమానితులుగా కొత్త వ్యక్తులు కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లును గోప్యంగా ఉంచుతామన్నారు. నిషేదిత మావోయిస్టులకు సహాయ సహకారాలు అందించి ఇబ్బందులకు గురికావద్దని హెచ్చరించారు. కాలం చెల్లిన సిద్ధాంతాలను నమ్ముకుని తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని జన జీవన స్రవంతిలో కలిస్తే పోలీస్ శాఖ నుంచి సహాయ సహకారాలు అందిస్తామని, తమ కుటుంబాలతో ఆనందంగా జీవించవచ్చని తెలిపారు. మావోయిస్టుల మాయమాటలు నమ్మి నిండు జీవితాలను అర్ధంతరం చేసు కోవద్దని పిలుపునిచ్చారు. అమాయక ప్రజలను టార్గెట్ చేసుకుని మావోయిస్టులు తమ ఊబిలోకి దించుతూ వారి స్వలాభం కోసం అమయాకులను బలికొంటున్నారన్నారు. నిరుద్యోగులకు పోలీస్ శాఖ నుంచి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఆదివాసీల అభివృద్ధిని అడ్డుకుంటున్న మావోయిస్టులను తరిమి కొట్టాలని అన్నారు. అదేవిధంగా వారోత్సవాల కల్వర్ట్స్ ను కూడా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీస్ సిబ్బంది మంగయ్య, వెంకటేశ్వర్లు, స్పెషల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీకళాశాలలో చాకలి ఐలమ్మ జయంతి



**పరకాల, నేటిధాత్రి :**
చాకలి పొలమ్మ జయంతిని పురస్కరించుకుని గురువారం రోజున చరిత్ర విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.సంతోష్ కుమార్ సిబ్బంది ఐలమ్మ చిత్రటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణాలో జమీందారుల, భూస్వాముల దోపిడీ, దౌర్జన్యాలను ఎదురించిన వీరవనిత,తెలంగాణాధిక్కారస్వరం చాకలి అయిలమ్మ అని విద్యార్థులు ఆమెను స్ఫూర్తిగా తీసుకుని అవినీతి,అక్రమాలపై పోరాడాలని పలుపునిచ్చారు. అలాగే నాటి కాలంలో కౌలు రైతుల పరిస్థితి దారుణంగా ఉండేదని పంట పండించి రైతుల దగ్గర నుండే విస్నూరు రామచంద్రరెడ్డి అక్రమంగా ధాన్యాన్ని ,పన్నులను వసూలు చేసేవారని,వీరికి అప్పటి పట్వారిలుమద్దతులుగా నిలిచే వారని వీరందరిపై కొడవలి చేతపట్టి పెత్తందార్లను ఎదిరించిన వీరనారీ చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకాడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎన్.మల్లయ్య,స్టాఫ్ సెక్రెటరీ డాక్టర్ బి.విజయ్ పాల్ రెడ్డి,అధ్యాపకులు,కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

neti_dhatri Netidhatri TV netidhatri Netidhatri News 27-09-2024 నేటిధాత్రి

# "చేనేత సొమ్ములో "... చేతి వాటం"..ఎపిసోడ్-2

# టెస్కోలో సుష్టుగా తిన్న వాళ్ల ఇష్టా రాజ్యం!






## ప్రజా ప్రభుత్వంలో మంత్రికన్నా కమిషనరే పవర్ ఫుల్లా!






## ›మంత్రి తుమ్మల మాటలకు విలువ లేదా?

›అవినీతి జరిగిన విషయం దృష్టికొచ్చిందన్న మాటలు అబద్దాలా!

›విచారణ జరిపిస్తామని మంత్రి చెప్పిన వెంటనే శైలజా రామయ్య ఎందుకొచ్చారు?





›మా దేవత మీద నేటిధాత్రి రాతలా!

›దేవత కాళ్లు మీడియా నేటిధాత్రి కడగాలా?

›మా దేవత కాళ్లు కడిగి నెత్తిన పోసుకోండి!

›అవినీతి జరగలేదని రాసివ్వమని ఉద్యోగుల మీద ఒత్తిడి!

›అలుగు వర్షిణి ఒత్తిడితోనే విచారణకు సహకరించామని రాయండి!

›మా తప్పేం లేదని అంతా అలుగు వర్షిణి ఒత్తిడే అని చెప్పండి!

›నిజాయితీ అధికారులకు స్థాన చలనం!

›నిజాయితీ పరులు చెల్లాచెదురయ్యారు!

›విచారణ అధికారులు కష్టాలపాలయ్యారు!!

›శైలజా రామయ్యకు స్థాన చలనం ఎందుకు జరిగింది

›అలుగు వర్షిణీ చేనేత కమిషనర్‌గా ఎందుకు వచ్చారు?

›ప్రభుత్వం మారగానే శైలజా రామయ్య మళ్లీ కమీషనర్ కుర్చీలోకి ఎలా వచ్చారు?

›అలుగు వర్షిణిని తప్పించి శైలజా రామయ్య మళ్లీ ఎందుకొచ్చారు?

›జయేష్ రంజన్ రాసిన లెటర్లు చిత్తు కాగితాలా?

›గతంలో టెస్కోలో అవినీతిపై కాంగ్రెస్ నేతల ఆరోపణలు అబద్ధమా?

›అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన విచారణ బుట్టదాఖలేనా?

›మా మంత్రే అసలు ముఖ్యమంత్రి అని భయపెడుతున్నారు?

›అవకతవకలు జరగలేదని మంత్రులకు లెటర్లు రాసి పంపించారు!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

●నిజాయితీ అధికారులకు స్థాన చలనం! ●నిజాయితీ పరులు చెల్లాచెదురయ్యారు! ●విచారణ అధికారులు కష్టాలపాలయ్యారు!! ●టెస్కోలో బట్టలు తిన్నారు? ●తిన్నింటి వాసాలు లెక్కబెట్టారు!

●నేతన్నల పొట్టగొట్టి మేసేశారు! ●టెస్కోను లూటీ చేశారు? ●లాభాలు చూపించామని లబ్ధి పొందారు! ●తప్పుడు లెక్కలతో కోట్లు దండుకున్నారు? ●బోగస్ సహకార సంఘాల పేరు దోచుకున్నారు!

●బట్టను బంగారు బిస్కట్లు చేసుకొన్నారు. ●మంత్రుల నోరు మూయించి అవినీతిని దాచేస్తారా? ●ఎంక్వైరీ చేసిన నిజాయితీ అధికారులకు శిక్షలా! ●అవినీతి చేసిన వాళ్లకు ప్రమోషన్లా? ●అలుగు వర్షిణి గురుకులాకు ఎందుకు వెళ్లారు?

●గత ప్రభుత్వంలో శైలజా రామయ్యను ఎందుకు తప్పించారు? ●అవతవకలపై ఈ ప్రభుత్వం ఎందుకు విచారణ జరిపించారు? ●మళ్లీ శైలజా రామయ్యను ఎందుకు తెచ్చి పెట్టారు?

●ప్రతిపక్షంలో వున్నప్పుడు ప్రశ్నలా? ●ఇప్పుడు అవినీతి అధికారులకే పెద్ద పీటలా? ●అవినీతి చేసిన వారికి అందలాల! ●ప్రభుత్వ ఆదేశాలు అమలు చేసిన వారికి కష్టాలా?

హైదరాబాద్,నేటిధాత్రి:

రాష్ట్ర ప్రభుత్వంలోని కొన్ని వ్యవస్థలకు ఏం మాయ రోగమొచ్చింది. చేస్తున్న ఉద్యోగాలకు నెల నెల వేలాదిరూపాయల జీతాలు తీసుకుంటూనే వున్నారు. అయినా అవినీతి అవతారం ఎత్తుతున్నారు. లంచాలు తీసుకోవడం తమ హక్కు అన్నంతగా మారిపోతున్నారు. ప్రజల సొమ్ముతినడం అన్యాయమని అనిపించదు. ప్రభుత్వ సొమ్ము అప్పనంగా తినడం అక్రమని అనిపించదు. కాని వేలెత్తి చూపితే మాత్రం ఎక్కడలేని పౌరుషం పొడుచుకొస్తుంది. అవినీతి జరిగిందని చెబితే ఆక్రోషమొస్తుంది. అన్యాయం జరుగుతుందని అంటే కోపాలొస్తాయి. ప్రజల సేవ కోసం వున్న, ప్రజల పన్నుల మీద జీతాలు తీసుకుంటున్న వాళ్లు అవినీతికి పాల్పడమమే నేరం. ఆ సంగతి తెలిసి కూడా అన్యాయానికి తెగబడతాం...అవినీతిని విచ్చలవిడిగా చేస్తాం..అవకాశాన్ని బట్టి కోట్లు మింగేస్తామనుకుంటున్నారు. మింగుతున్నారు కూడా.. సహజంగా ఎక్కడైనా ఒకప్పుడు అవినీతి అధికారి అని ఎక్కడ ముద్రపడుతుందో అని భయపడేవారు. ఉద్యోగ విధినిర్వహణ కర్తవ్యంగా సాగించేవారు. కాని ఇప్పుడు అందిన కాడికి దోచుకుంటేనే గొప్ప అన్నట్లు మారిపోయింది. అలాంటి వారికి జేజేలు పలుకుతున్నారు. వారికే అటు ప్రజలు, ఇటు తోటి ఉద్యోగులు భయపడుతున్నారు. నేటిధాత్రి ఇటీవల చేనేతలో చేతి వాటం అనే శీర్షికతో ఓ కథనం ప్రచురించింది. ఆ కథనం తప్పైతే ఆ అధికారులు వార్తలను ఖండించొచ్చు. నిజానిజాలు వెల్లడించి వార్తను తప్పు పట్టొచ్చు. కాని ఒక ఉన్నతోద్యోగి దేవత అంటూ కింది స్ధాయి ఉద్యోగులు కీర్తించడం ఎక్కడా విన్నది లేదు. చూసింది లేదు. ఒక ఉన్నతాధికారి ఎలా దేవత అవుతుందో తెలియదు. వ్యక్తిగతంగా ఉన్నతోద్యోగి మీద గౌరవం వుంటే అలా సంబోధించుకోవడానికి అభ్యంతరం లేదు. కాని అది కార్యాలయంలో ఉన్నతోద్యోగి అయిన ఆ దేవత మీద వార్తలు రాస్తారా? అంటూ చిందులు తొక్కే కింది స్ధాయి ఉద్యోగులు కూడా వుంటారని ఎక్కడా వినలేదు. కాని ఇప్పుడు వింటున్నాం.. చూస్తున్నాం..చేనేత .జౌళి శాఖ కమీషనర్‌గా వున్న శైలాజా రామయ్యను దేవతగా కీర్తిస్తూ కార్యాలయంలోని ఉద్యోగులు ఆమె కాళ్లు కడిగి నెత్తిన చల్లుకున్న వార్త రాయించిన వాళ్ల పాపం పోదని నిందిస్తున్నారని విశ్వసనీయ సమాచారం. అంతే కాదు వార్త రాసిన నేటిధాత్రికూడా ఆ పనిచేయాలని ఓ సుధాకర్ రెడ్డి అనే ఉద్యోగి ఇతర ఉద్యోగుల మీద చిందులు వేశాడట. కారణం ఆ ఉద్యోగి కూతురుకు ఎలాంటి నోటిఫికేషన్ అవసరంలేకుండానే టెస్కోలో కమీషనర్ శైలజా రామయ్య ఆశీస్సులతో ఉద్యోగం కల్పించారు. ఆ కృతజ్ఞత వుంటే వ్యక్తిగతంగా పూజించుకోవచ్చు. కాని టెస్కోలో ఎలాంటి ఉద్యోగమైనా నియామకాల మార్గదర్శకాలను అనుసరించి ఉద్యోగం కల్పించాలి. కాని అది జరగలేదు. తన కూతురుకు అప్పనంగా ఉద్యోగం సంపాదించుకున్నామన్న బెరుకులేదు. మీడియాకు తెలిస్తే ఇబ్బంది అవుతుందన్న భయం లేదు. నిరుద్యోగులకు తెలిస్తే అలా ఉద్యోగం ఎలా కల్పిస్తారంటూ ప్రశ్నిస్తారన్న ఆందోళన అసలే లేదు. తప్పు చేసి, ప్రభుత్వాన్ని మోసం చేశారు. ఒక రకంగా నేరం చేశారు. అయినా ఉన్నతాధికారి ఐఏఎస్ అదికారి అండగా వున్నారన్న ఆలోచనతో ఒక ఉద్యోగి తోటి ఉద్యోగుల మీద చిందులు తొక్కుతున్నాడని తెలిసింది. ఇక ఇదిలా వుంటే టెస్కోలో అవినీతి జరిగిందనే వార్తలు అనేకం వున్నాయి. ఇప్పుడు అదికారంలో వున్న కాంగ్రెస్ నేతలు చేసిన అనేక ఆరోపణలున్నాయి. ఆనాడు అవి తప్పని కమీషనర్ నోరు విప్పలేదు. తప్పు జరగలేదని చెప్పలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి తుమ్మల టెస్కోలో నిధులు గోల్ మాల్ అయిన సంగతి స్వయంగా ఆయనే మీడియాకు వెల్లడించారు. అంటే ఇక్కడ మంత్రి చేసిన వ్యాఖ్యలు తప్పా? ఆయన జరిగిన దానిపై తప్పకుండా విచారణ చేపడతామని చెప్పడం అబద్ధమా? దాంతో టెస్కో విషయంలో మంత్రి మాటలకే చెల్లుబాటు లేకుండాపోయిందా? ఎవరు సమాదానం చెబుతారు? సాక్ష్యాత్తు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు టెస్కోలో బోగస్ సహకార సంఘాలున్నట్లు గుర్తించినట్లు కూడాచెప్పారు. అసలు వాటి గుట్టు రట్టు కావాల్సిన అవసరం వుంది. ఇక పోతే గత ప్రభుత్వమే టెస్కోలో ఏదో జరిగింది. కోట్ల రూపాయల గోల్ మాల్ కనిపిస్తుందని అనుమాన పడి అప్పటి మంత్రి కేటిఆర్ కమీషనర్ శైలాజా రామయ్యను బదిలీ చేశారు. ఆ స్ధానంలో ఐఏఎస్ అధికారి బుద్ధ ప్రకాష్‌ను కమీషనర్‌గా నియమించారు.కొంతకాలం తర్వాత బుద్ధ ప్రకాష్ ను వేరే శాఖకు కేటీఆర్ బదిలీ చేసి టెస్కో కమీషనర్ గా అలుగు వర్షిణీని నియమించారు. ఆ తర్వాత జరిగిన తంతు గురించి ఆమె విచారణ మొదలు పెట్టింది. దాంతో టెస్కోలో విస్తుపోయే అంశాలు ఆమె దృష్టికి వచ్చాయి. వీటిలో లెక్కలు తేల్చాలంటే నిజాయితీ అధికారులుగా పేరున్న కొంత మందిని ఆమె తనశాఖలోకి తీసుకున్నారు. వారిలో కిరణ్మయి, క్రిష్ణప్రసాద్, కళావతి, మధు అనే ఉద్యోగులున్నారు. వీరి సహాకారంలో అలుగు వర్షిణి విచారణ మొదలు పెట్టింది. టెస్కోలో జరిగిన అవకతవకలు తన విచారణలో తెలిసిన వెంటనే లోతైన అధ్యయనం చేసే ముందు ఓసారి ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్‌కు లేఖ రాశారు. ఆయన విజిలేన్స్ విచారణ జరపాలంటూ జీఏడికి సూచించారు. లోతైన విచారణ మొదలైంది. ఇంతలో ప్రభుత్వం మారింది. కొత్త ప్రభుత్వం కూడా విచారణ వేగవంతం చేయాలనే చూసింది. ఇంతలో టెస్కోలో జరిగిన అవినీతి బైటకు వస్తుందన్న ఆలోచనతో ఇతర శాఖలు చూస్తున్న శైలాజా రామయ్య పట్టుబట్టి మళ్లీ చేనేత జౌళి శాఖ కమీషనర్‌గా వచ్చారు. కమీషనర్‌గా వున్న ఐఏఎస్ అలుగు వర్షిణిని గురుకులకు పంపించారు. తర్వాత ఇతర ఉద్యోగుల మీద శైలాజా రామయ్య తమ ప్రతాపంచూపారు. తనపైనే విచారణ చేస్తారా? అని వచ్చిన వెంటనే కిరణ్మయిని గురుకుల శాఖకు పంపించారు. కృష్ణ ప్రసాద్‌ను తిరిగి పంపించేశారు. ఆయనకు రెండు నెలల్లో 35 మెమోలు, 8 చార్జిమెమోలు జారీ చేసి వేదిస్తున్నారని తెలుస్తోంది. ఒక కలావతి అనే ఉద్యోగికి నాలుగు నెలల నుంచి జీతం ఆపేశారు. ప్రభుత్వ ఆదేశాలు అమలు చేసినందుకు వీరికి కష్టాలు మొదలయ్యాయి. వేదింపులు మొదలయ్యాయి. నాలుగు నెలలుగా జీతం రావడం లేదని శైలజా రామయ్య ముందు కళావతి బోరున విలపించినా ఆమె కనికరించలేదు! ఉదయం నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు కార్యాలయం ముందు వేచి వుంచి, చివరికి నా దగ్గరకు రావొద్దని హెచ్చారించారు. ఇకమధు అనే ఔటోర్సింగ్ ఉద్యోగి విషయంలో మరీ విచిత్రం చేశారు. ఔట్‌సోర్సింగ్ ఏజేన్సీకి మధు అనే ఉద్యోగి రాజీనామా చేశారని లెటర్ పంపించారు. ఆఫీసులోనే అతన్ని తీసేశామంటూ ఉత్తర్వులు జారీ చేశారు. జూలై 19న ఉత్తర్వులు తయారు చేసి, జూలై 27 వరకు మధుకు సమాచారం ఇవ్వలేదు. ఇదిలా వుంటే ఈ ఉద్యోగులకు వేధింపులు ఆగాలన్నా, వారి వారి కొలువులు సజావుగా చేసుకోవాలనుకుంటే శైలజా రామయ్య మీద అప్పటి కమీషనర్ అలుగు వర్షిణి మా మీద ఒత్తిడి తెచ్చి నివేదికలు తయారు చేయించిందని ప్రభుత్వానికి లెటర్లు రాయాలి? అందులో మా తప్పేంలేదని అప్పటి కమీషనర్ ఒత్తిడి మేరకు చేశామని ఒప్పుకోవాలి. శైలజా రామాయ్య కాళ్లు కడిగి నెత్తిన పోసుకుంటే కూడా మీరు చేసిన పాపం పోదని హెచ్చరిస్తున్నారు. వారిని బెదిరిస్తున్నారు. ఇదిలా వుంటే ఏ ఉద్యోగుల మూలంగా టెస్కోలో అవినీతి జరిగిందన్న ఆరోపణలున్నాయో ఆ ఉద్యోగులైన రఘునందన్ రావును అప్పట్లో బదిలీ చేశారు. ఆయనతోపాటు తత్వానంద చారి, కలింగరెడ్డి, సుధాకర్‌రెడ్డి, పురాణం శ్రీనివాస్‌ను బదిలీ చేశారు. ఎప్పుడైతే శైలజా రామయ్య మళ్లీ చార్జి తీసుకున్న వెంటనే రఘునందన్ రావుకు పోస్టింగ్ వచ్చింది. , తత్వానంద చారికి డివో నుంచి ఏడి అయ్యారు. కళింగ రెడ్డి డివో నుంచి ఏడి అయ్యారు. సస్పెండ్ అయిన పురాణం శ్రీనివాస్‌కు ఎంవో నుంచి లివరీ డివిజన్‌కు ప్రమోషన్ ఇచ్చారు. ఇలా టెస్కోలో అవినీతికి పాల్పడినట్లు ప్రాధమిక విచారణలో తేలిన వారికి ఇప్పుడు ప్రమోషన్లు వచ్చాయి. ప్రభుత్వం విచారణ కోసం తీసుకున్న టీమ్ ఉద్యోగులకు మాత్రం బదిలీలు, ఒత్తిళ్లు, వేధింపులు, జీతాలు ఆపడాలు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగి మధుకు ఉద్యోగమే లేకుండా చేశారు. ఇదంతా నిజమా? కాదా? అన్నది కమీషనర్ చెప్పాలి. లేకుంటే అసలు టెస్కోలోఎలాంటి అవకతవకలు జరగలేదని ప్రభుత్వంతో చెప్పించాలి. కింది స్ధాయి ఉద్యోగులను వేధిస్తే తప్పు ఒప్పు కాదు. జరిగిన అవినీతి లెక్కలోకి రాకుండాపోదు. నేటిధాత్రి మీద నిందలేస్తే సరిపోదు. ఆరోపణలు నిజం కాదని నిరూపించుకోవాలి.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999